




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 52 | కర్నూలు | మంగళవారం 18 మార్చి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# ఎపి సమగ్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ**

**స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించాం**

**అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ చర్చపై చంద్రబాబు**







అమరావతి,మార్చి17(శ్రీచక్ర):గత వైసీపీ పాలన కారణంగా ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర భవిష్యత్తు కోసం దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే రూ. 308 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. 1990లలో సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకు వచ్చామని గుర్తు చేశారు. తద్వారా నాడు చెప్పిన దాని కంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అధిక ప్రయోజనమే కలిగిందని తెలిపారు.అయితే 2047 వికసిత్ భారత్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌ని కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించామని చెప్పారు. అందులో ఎమ్మెల్యేలను సైతం భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని వివరించారు.ఇక ప్రతి ఏటా రూ. 15 శాతం వృద్ధి రేటు-తో రూ. 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు- సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొత్తంగా జీఎస్టీపీ రూ. 18,65,704 కోట్ల మేర.. తలసరి ఆదాయం రూ. 3.47 లక్షల లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. 2014-19 కన్నా 1.5 శాతం అదనంగా పెరుగుదల ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుందని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల వేళ.. మూడు పార్టీలు రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చాయని గుర్తు చేశాయి. దీంతో 93 శాతం అనుకూల ఫలితాలు వచ్చాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ... గతంలో తన ఓటమికి ఎవరూ బాధ్యులు కాదని, తన ఓటమికి తానే కారణం అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2004, 2019 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఓటమికి కారణం తానేనని, తనను ఎవరూ ఓడించలేదని అన్నారు. తాను కొన్ని పనులు చేయకపోవడం వల్లే అపుడు ఓటమి చెందామని తెలిపారు. ప్రజల కోసం పని చేస్తూ.. పార్టీని, ఎమ్మెల్యేలను సమన్వయం చేయలేక పోయాయని, ఆ పొరపాటు నుంచి ఎంతో నేర్చుకొని మళ్ళీ విజయం సాధించాం అని వెల్లడించారు. ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపితేనే ప్రజలు వెంట ఉంటారని, లేదంటే ప్రజలు మనలను పక్కన పెట్టేస్తారని అన్నారు. మరోసారి టీడీపీకి అలాంటి పరిస్థితి తీసుకురాబోనని చంద్రబాబు అసెంబ్లీలో ఉద్ఘాటించారు. ఇక రానున్న ఉగాది నుంచి ఎపిలోని ప్రతి నియోజకవర్గంలో పీ 4 విధానం అమలు చేస్తామని ప్రకటించారు. పేదలకు చేయూత ఇవ్వడానికి వీలుగా జాబితా సిద్ధం చేస్తామన్నారు. 2029లో ప్రజలకు ఏం చేస్తామో ముందే చెప్పి ఎన్నికలకు వెళదామని కూటమి సభ్యులకు సిఎం సూచించారు.

# అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధం

**ప్రభుత్వ వర్సిటీల్లో పరిపాలనకు యూనిఫైడ్ చట్టం**

**మాదక ద్రవ్యాల నివారణకు చైతన్యం తీసుకువస్తున్నాం**

**ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుపై శాసనమండలిలో లోకేశ్**




అమరావతి,మార్చి17((శ్రీచక్ర):అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పలు ప్రాంతాల్లో యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నామని, అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రభుత్వ వర్సిటీల్లో పరిపాలనకు యూనిఫైడ్ చట్టం తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన యాక్టును మొత్తం పరిశీలన చేసి మార్పులు, చేర్పులు చేస్తామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుపై శాసనమండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం ఇచ్చారు.అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పలు ప్రాంతాల్లో యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తాం. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాం. అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన యాక్టు వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. మన చట్టాలు ప్రైవేట్ రంగంలో విశ్వ విద్యాలయాలు రాకుండా చేశాయి. యూజీసీ నిబంధనలకు కూడా వ్యతిరేకంగా ఉన్నాయి. ప్రస్తుతం అన్నీ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నాం.యాక్టు మొత్తం పరిశీలన చేసి మార్పులు, చేర్పులు చేస్తాం. మాదక ద్రవ్యాల నివారణకు చైతన్యం తీసుకువస్తున్నాం. గంజాయి పంటను ఇతర పంటలతో కలిపి సాగు చేస్తున్నారు. అవి కూడా డ్రోన్స్ సాయంతో గుర్తించి అరికడతాం' అని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

# ఉపాధి హామీలో 250కోట్ల మేర అవినీతి

**74కోట్ల అవినీతిని గుర్తించి పట్టుకున్నాం**

**పనులు చేయకున్న చేసినట్లుగా రికార్డులు**

**జగన్ హయాం అవినీతిపై అసెంబ్లీలో ప్రశ్నలు**

**ఆడిట్ జరిపి చర్యలు తీసుకుంటున్నామన్న పవన్**




అమరావతి,మార్చి17((శ్రీచక్ర) జాతీయ ఉపాధి హామీ పథకంపై తాను ప్రత్యేక దృష్టి పెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని, రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు తమ దృష్టికి తెచ్చారని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేశామన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ చెప్పుకొచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతిపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం సమాధానాలు ఇచ్చారు. 'గత ప్రభుత్వంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగింది. మేం అధికారంలోకి రాగానే ప్రత్యేక దృష్టి పెట్టాం. ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ డైరెక్టరే అవినీతికి పాల్పడ్డాడు. అందుకే మేం అధికారంలోకి రాగానే అతడిని పక్కన పెట్టాం. సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌లో కొత్త అధికారులను నియమించాం. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేసాము. దుర్వినియోగం అయిన కొంత సొమ్ము రికవరీ చేశాం. ఉపాధి హామీ పథకంపై నేను ప్రత్యేక దృష్టి పెట్టాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. 'గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. రూ.250 కోట్ల అవినీతి జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగింది. సాక్షాధారాలు లేక కేవలం రూ.74 కోట్లు మాత్రమే రికవరీ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రూ.71 లక్షలు రికవరీ చేసాము. సంబంధిత అధికారులపై చర్యలు తీస్కుంటున్నాము. జాతీయ ఉపాధి హామీలో సభ్యులు అడిగినట్టు వెజెస్ పెంచడం అనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీస్కోవాలని పవన్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు సంబంధించి శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ రాజకీయ ఉపాధి హామీ పథకం అయ్యిందని సభ్యులు అన్నారని.. అది గత ప్రభుత్వంలో జరగిందని ఎన్డీఏ ప్రభుత్వంలో కాదని స్పష్టం చేశారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక.. మొదట దృష్టి పెట్టింది ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపైనే అని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు.అయినా కూడా సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగకుండా చూడాల్సిన వ్యక్తే అవినీతికి పాల్పడినట్లు గుర్తించి ఆయనను తప్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో మస్తర్ జాబితాలు సరిగా ఉన్నాయా లేవా అని తనిఖీ చేస్తున్నామన్నారు. 31 మందిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పనులు చేయకుండానే చేసినట్లు రాసుకున్నారన్నారు. గత అయిదేళ్లుగా ఎన్ఆర్ఈజీఎస్‌ను వైసీపీ ఆదాయ మార్గంగా మార్చుకున్నారని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారధి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులు మరలా మరలా చూపించి... కూలీలుగా రాని వారిని కూలీలుగా చూపించి డబ్బులు తీనేశారని ఆరోపించారు. ఆదోనిలో ఓ విలేఖరి బంధువులను మస్తర్‌లో రాసి వారికి పనికి రాకుండా బిల్లు చెల్లించారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఇతర పార్టీల వారికి మస్తర్ ఇవ్వమని చెప్పారన్నారు. రాజకీయ ఉపాధి హామీ పథకమే తప్ప ప్రజలకు ఉపయోగపడే పథకం కాదు అనేలా మార్చేశారన్నారు. 70 రోజులు అయినా కూలీలకు ఎందుకు డబ్బులు పడడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 77 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌ల అవినీతి వివరాలు తమ కార్యాలయానికి పంపాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. వీరిపై చర్యలకు ఆదేశించాలని కోరుతున్నామన్నారు.

# అసెంబ్లీలో సెల్ ఫోన్ మాట్లాడరాదు

**సభ్యులకు డిప్యూటీ స్పీకర్ రఘురామ సూచన**

**పిహెచ్‌సిలపై దృష్టి పెట్టామన్న మంత్రి సత్యకుమార్**

అమరావతి,మార్చి17(శ్రీచక్ర)ఏపీ అసెంబ్లీ సమావేశాలు క్వశ్చన్ అవర్‌తో ప్రారంభం అయ్యాయి. నెల్లూరు జిల్లాలో నీటి సమస్య, పశు వైద్య కళాశాలపై క్వశ్చన్ అవర్‌లో చర్చ జరిగింది. అయితే అసెంబ్లీలో కొంతమంది సభ్యులు ఫోన్ మాట్లాడుతుండడంను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు గమించారు. అత్యవసర పరిస్థితి అయితే ఫోన్ బయటకు వెళ్లి మాట్లాడాలని, ఫోన్‌ను సభ్యులు సైలెంట్‌లో పెట్టుకోవాలని సూచించారు. ఇది విజ్ఞప్తి అని, విజ్ఞప్తులు ఒకటి రెండు సార్లు మాత్రమే ఉంటాయని డిప్యూటీ స్పీకర్ హెచ్చరించారు. అసెంబ్లీలో జామర్లు పెట్టాలని సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అనగా.. మన బలహీనత జామర్లపైకి నెట్టొద్దని డిప్యూటీ స్పీకర్ సమాధానం ఇచ్చారు. అసెంబ్లీలో పీహెచ్‌సీలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. పీహెచ్‌సీల నిర్మాణంపై దృష్టి పెట్టామని, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా పీహెచ్‌సీల ఆధునికీకరణ జరుగుతుందన్నారు. వెంటనే ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో సరైన సౌకర్యాలు లేవని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి కనీస సౌకర్యాలు కూడా కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేయలేదని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# వైఎస్సార్ జిల్లా ఇక వైఎస్సార్ కడప

**ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేబినేట్ ఆమోదం**

**ప్రైవేట్ వర్సిటీ చట్టసవరణ బిల్లుకు ఆమద ముద్ర**

**కేబినేట్ అనంతరం బాబుతో పవన్ కళ్యాణ్ భేటీ**

అమరావతి,మార్చి17((శ్రీచక్ర):వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పుపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయించింది. సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్ జిల్లాకు కడప పేరు కలుపుతూ కెబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా పరిగణించనున్నారు. గతంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరు ఉండేది. అయితే గత వైసీపీ ప్రభుత్వం జిల్లా పేరులోని కడప తొలగించింది. దీంతో నాటి నుంచి వైఎస్ఆర్ జిల్లాగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. మంత్రులతో మాట్లాడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. జిల్లా యూనిట్‌గా చేయాలని కొంతమంది మంత్రులు కోరారు. అలా చేస్తే న్యాయ పరమైన చిక్కులు వస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి నివేదికను యధాతధంగా ఆమోదిద్దామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ కేబినెట్ సమావేశంలో ఆంధప్రదేశ్ ప్రైవేట్ యునివర్సిటీస్ యాక్ట్- 2016 సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది.. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ -టెక్నాలజికల్ యూనివర్సిటీ నంబూరు, పెద్ద కాకానికి బ్రౌన్ ఫీల్డ్ క్యాటగిరి కింద అనుమతిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్, రెగ్యులేషన్ యాక్ట్- 2025 డ్రాఫ్ట్ బిల్లును అప్రూవ్ చేసింది.. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ మున్సిపల్ స్కూళ్లకు ఇది వర్తింప జేయనున్నారు.. ఇక, సీఆర్డీఏ పరిధిలో మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు మేరకు భూములు కేటాయింపునకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.. అమరావతిలోని సీఆర్డీఏ పరిధిలో ఎన్- 10 నుంచి ఎన్ 13 వరకు... ఈ1 జంక్షన్ నుండి సీఆర్డీఏ సరిహద్దుల వరకు 1082 కోట్ల రూపాయలతో 400కెవి డిసి లైన్ ఏర్పాటు-కు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మరోవైపు.. బుడమేరు డివిజన్ కు సంబంధించి మెకానికల్, ఎలక్ట్రిక్రల్ యంత్రాల రిపేర్లకు పరిపాలన అనుమతి జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.. ఏపీలో స్టార్ట్ అప్ ఇన్నోవేషన్ ఎకో సిస్టం ఏర్పాటు-కు నిర్ణయం తీసుకున్నారు.. ఈ మేరకు ఆంధప్రదేశ్ ఇన్నోవేషన్ స్టార్టప్ పాలసీ 4.0కు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.. ప్రభుత్వ హామీ మేరకు చేనేత కార్మికులకు 200 యూనిట్లు-, పవర్లూమ్‌లకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు ఇచ్చే అంశంపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు ఛాంబర్ కి వెళ్లి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు..

## సంపాదకీయం

# వెన్నాడుతున్న ఉక్రెయిన్ యుద్ధం నీడలు !

ఇప్పటికే అంతా సద్దుమణిగిందనుకుంటున్న తరుణంలో ఉక్రెయిన్ యుద్ధం ప్రంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. పుతిన్ తగ్గినట్లు తగ్గి..యుద్ధం ముగిస్తున్నామని ప్రకటించినా,యుద్దజ్వాలలు ఆగడం లేదు. వరుసగా ఉక్రెయిన్‌పై తాజా డ్రోన్ దాడులు పుతిన్ యుద్ధకాంక్షను తెలియచేస్తున్నాయి. యుద్ధ నివారణకు ట్రంప్ మధ్యవర్తిత్వం పనిచేయడం లేదని గుర్తించాలి. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలను తలాకుతలం చేస్తోంది. పుతిన్ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాధినేతలంతా ముందు రష్యాతో చర్చించి యుద్ధాన్ని అంతమొందించే చర్యలకు దిగకుండా రెచ్చగొట్టే చర్యలకు దిగుతూ రావడంతో ఇది రావణకాష్టంలా తయారయ్యింది. దీంతో ఉక్రెయిన్‌ను మరింతగా రెచ్చగొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ దేశాలపై వంటనూనెలు, పెట్రో ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరవాత ముందుగా ఉక్రెయిన్ యుద్ధాన్ని నిరోధించడానికి పూనుకున్నారు. రష్యా ను కూడా ఒప్పించారు. అయితే దాడులు కొనసాగడం ఆందోళనకరంగా తయారయ్యింది. ప్రధానంగా ఇప్పటికే ఉక్రెయిన్ భారీగా నష్టపోయింది. అలాగే రష్యాకూడా నష్టపోయింది. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యాయి. అందువల్ల ప్రపంచ దేశాల నేతలు ఇప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. ప్రపంచ సంక్షోభాన్ని నివారించగలగాలి. అందుకు ఇగోలు పక్కన పెట్టి ముందుకు రావాలి. ఉక్రెయిన్ యుద్ధాన్ని నివారించాలి. అమెరికా తదితర దేశాలు ఇంకా ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టే యత్నాలను ఆపాలి. అప్పుడే ప్రపంచ దేశాలకు శాంతి కలుగుతుంది. మూడో ప్రపంచ దేశాలు మరింత దెబ్బతినకుండా చూడాలి. ఉక్రెయిన్ యుద్ధసంక్షోభ ఫలితంగా ఇంధన ధరలు పెరిగిన ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై కనిపిస్తుందని పరిశోధకుల అంచనా. ఇలాగే యుద్ధం కొనసాగితే ఆహార సంక్షోభం కూడడా పెరుగుతుంది. దీనిని నివారించకుంటే తీవ్ర పరిణమాలు ఉంటాయన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్, వంటచమురు ధరలకు రెక్కలు వచ్చాయి. త్వరలో ఈ ప్రభావం ప్రపంచ ఆహార వ్యవస్థపై పడుతుందని ఆందోళనలున్నాయి. తాజాగా ఈ ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై పడుతుందని, దీంతో ఒక్కమారుగా వీటి ధరలు పెరిగి పంట ఉత్పత్తి భారీగా క్షీణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఎరువుల ఉత్పత్తి తగ్గడం తత్ఫలితంగా ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గడం కలిసి అంతిమంగా ప్రపంచ ఆహార భద్రతను ప్రమాదంలోకి నెడతాయని ప్రపంచం ఆందోళన చెందుతోంది. ఆయాదేశాల ప్రభుత్వాలు తక్షణం తగిన చర్యలు తీసుకోకపోతే చాలామంది కరువు రక్కసికి బలికాక తప్పదని నిపుణుల హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మనదేశంలో ప్రజలను బతికించుకోవాలంటే ప్రభుత్వాలు ముందుగా మేలుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టడం, దేశీయంగా ఎరువుల ఉత్పత్తిని పెంచడం, పేదరిక రేఖకు దిగువన ఉన్నవారికి తగినంత ఆహార భద్రత కల్పించడం, సరిపడా ఆహారధాన్యాలను సమీకరించి నిల్వ చేసుకోవడం తదితర చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంధన ధరల పెరుగుదల అమ్మోనియా ఉత్పత్తిపై ప్రభావం చూపనుంది. అలాగని ఎరువులు తక్కువగా వాడితే దాని ప్రభావం దిగుబడి, నాణ్యతపై పడుతుంది. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో ఎరువుల రేట్లు విపరీతంగా పెరిగి ఉంటాయి. దీనివల్ల రైతు తక్కువగా ఎరువులు కొనుగోలు చేయడం జరగవచ్చని, ఇది కమతంలో పంట దిగుబడి తగ్గడానికి దారితీస్తుందని విశ్లేషించారు. ప్రపంచ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల సరఫరా అత్యధికంగా రష్యా, ఉక్రెయిన్ నుంచి జరుగుతుంది. యూరప్‌లో అతిపెద్ద ఎరువుల ఉత్పత్తిదారైన యారా కంపెనీ అవసర ముడిపదార్థాలను
ఉక్రెయిన్ నుంచి కొంటుంది. సంక్షోభం కారణంగా ఉక్రెయిన్ పతనమవడం, రష్యాపై ఆంక్షలు విధించడం ముడిపదార్థాల సరఫరాపై ప్రభావం చూపనున్నాయి. బెలారస్, రష్యాలు ప్రపంచ పొటాషియం ఉత్పత్తిలో మూడోవంతును ఉత్పత్తి చేస్తున్నాయి. ఎరువుల తయారీలో పొటాషియం కూడా కీలకపాత్ర పోషిస్తుంది. మొత్తంగా ట్రంపం ఇప్పుడుఉన్న పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నాలు తీవ్రంచేయాల్సి ఉంది. రషా-ఉక్రెయిన్ యుద్ధం అగితే తప్ప సాధారణ స్థితికి వచ్చేలా లేదు. ప్రపంచల ఏదాలపై తీవ్ర ప్రబావం చూపుతున్న ఈపరిణమాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. ప్రధానంగా భారత ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం కట్టడి కావడం లేదు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశీయంగా వంటనూనెలకు ప్రోత్సాహం దక్కడం లేదు.

## ఫోక్సో చట్టం-2012పై విద్యార్థులకు అవగాహన





కర్నూల్ లీగల్, మార్చి 17 (శ్రీ చక్ర): న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పంచాలింగాల గ్రామములోని ప్రభుత్వ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో పోక్సో యాక్ట్ పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా కర్నూలు జిల్లా ఆరవ అదనపు జిల్లా జడ్జి పి.పాండు రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతు మహిళలు, పిల్లలకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. ఈ పోక్సో కేసులను త్వరిత గతిన పరిష్కరించేనీదుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు. ఈ సదస్సు లో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, టీచర్స్ అనురాధ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నవజాత శిశువు మరణానికి కారణమైన ప్రభుత్వ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి,



ఎమ్మిగనూరు,మార్చి,17(శ్రీ చక్ర): ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలలో నవజాత శిశువు మరణానికి కారణమై నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లపై సొంతగా డెలివరీ చేసిన నర్సులపై చర్యలు తీసుకోవాలని పీడీయస్ యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ప్రజా వేదికలో తహసీల్దార్ శేషాఫణికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు ఈ నెల 9 వ తేదిన గోనేగండ్లకు చెందినా సువార్తమ్మ అనే మహిళ ప్రసవం కోసం 10 గంటలకు వస్తె అక్కడ డ్యూటీ డాక్టర్ సరైన సమయం లో అందుబాటులో లేకపోవడంతో,అక్కడే ఉన్న స్టాఫ్ నర్సులే ఆమెకు అరొకరగా ప్రసవం చేశారు. అదే సమయంలో నవజాత శిశువుకు ఆరోగ్యం బాగోలేదు ఇక్కడ డాక్టరు అందుబాటులో లేడు మీరు వేరే వైద్యశాలకు వెళ్ళండి అని బాధితులకు రేఫర్ చేశారు. స్టాఫ్ నర్సులు ఈ మధ్యలో శిశువు మరణించింది. ఇక్కడ డ్యూటీ డాక్టరు అయిన చిన్న పిల్లల డాక్టర్ ప్రభుత్వ వైద్యశాలలో సమయపాలన పాటించకపోవడంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన చిన్న పిల్లల వైద్య నిపుణుడే శిశువు మరణానికి కారణమని బాధితులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఇలాగే అనేక సంఘటనలు ప్రభుత్వా వైద్యశాలలో చిన్నపిల్లల ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ అయినటువంటి చిన్నపిల్లల మరణాలకు చిన్నపిల్లల ప్రభుత్వ వైద్యుడే దీని కంతటికి కారణమని పిడిఎస్యు కార్యకర్తలు ఆరోపించారు. పేద ప్రజలకు ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వ వైద్యశాలకు వస్తె ఇక్కడ డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ విషయం పై జిల్లా వైద్య అధికారులు విచారణ చేసి గత వారం రోజుల కింద జరిగిన చిన్న పిల్లల మరణాలకు శాపంగా మారిన ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లపై ఇప్పటివర కఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని తెలిపారు. ఇప్పుడే ఇలా ఉంటే రేపు 100 పడకల ఆసుపత్రి అయితే ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన గైనకాలజిస్ట్ డాక్టర్ మరియు చిన్న పిల్లలు డాక్టర్ మరియు గైనకాలజిస్ట్ డాక్టర్ లేకుండాగానే మహిళకు ప్రసవం చేసిన స్టాఫ్ నర్సులు పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు చిన్న,స్వామి,సురేష్,అఖిల్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**కలెక్టరేట్ పీజీఆర్ఎస్ లో 271,ఫిర్యాదులు.**



భీమవరం మార్చ్ 17( శ్రీ చక్ర )అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధవహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారుసోమవారం జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, సంయుక్తంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలు పరిశీలించి నిర్ణీత గడువులోగా అర్ధవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చే అర్జీలను సమర్థవంతంగా పరిష్కరించి ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా సమాచార సేకరణ అనంతరం ప్రకటించే ర్యాంకుల్లో జిల్లా మొదటి స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. "స్వర్ణాంధ్ర- స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో







భాగంగా గత శనివారం ముఖ్యమంత్రి తణుకు పర్యటన కార్యక్రమాన్ని అధికారులు అందరూ ఎంతో కష్టపడి పనిచేసి విజయవంతం చేశారన్నారు. అక్టోబర్, 2 తర్వాత ముఖ్యమంత్రి జిల్లాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తారని ఈ లోపు గానే పశ్చిమగోదావరి జిల్లాను అత్యంత పరిశుభ్రత జిల్లాగా సిద్ధం చేసేందుకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజల నుండి అందిన 271 దరఖాస్తులలో ముఖ్యంగా. భీమవరం పట్టణానికి చెందిన తిరుమణి నాగరాణి తాను అద్దె ఇంటిలో నివాసముంటున్నానని, పిల్లలతో చాలా ఇబ్బందులు పడుతున్నాని నాకు టిడ్కో ఇల్లు గాని, ఇంటి స్థలం గాని ఇప్పించాలని అర్జీలో కోరారు. గణపవరంమండలం సరిపల్లె గ్రామానికి చెందిన నంద్యాల రామలింగరాజు అర్జీని అందజేస్తూ చినరామచంద్రపురం పరిధిలో ప్రభుత్వ భూమి కబ్జా చేసి అందులో భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణ మండపం నిర్మించి ఆదాయం పొందుతున్నారని, అన్యాక్రాంతమైన భూమి గణపవరం పంచాయతీకి అప్పగించాలని కోరారు. మొగల్తూరు మండలం కొత్తోట గ్రామానికి చెందిన కొప్పనాతి ఏడుకొండలు అర్జీనిస్తూ దిగమర్రు - లోసరి రోడ్డు విస్తరణలో మా భూమిని తీసుకున్నారని దానికి నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. అత్తిలి మండలం బల్లిపాడుకు చెందిన భాషాబత్తుల శ్రీనివాస్ తనకున్న 62 సెంట్లు భూమి ఆన్లైన్ లో కనిపించడం లేదని, నా పేరు మీద సంబంధిత భూమి ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరారు. కాళ్ళ మండలం వేంపాడు గ్రామానికి చెందిన దాసరి సువర్ణ ఆర్జినిస్తూ నా అల్లుడు కూతురు నా సొంత ఇంటి దస్తావేజులు తీసుకొని తిరిగి ఇవ్వకుండా అడిగితే నాపై దౌర్జన్యం చేస్తున్నారని, దయచేసి నా ఇంటి దస్తావేజులు ఇప్పించాలని కోరారు. అత్తిలి మండలం స్కిన్నేరపురం గ్రామానికి చెందిన అందే సుబ్రహ్మణ్యం అర్జీనిస్తూ పంచాయతీకి సంబంధించిన 21 సెంట్లు భూమి కబ్జాకు గురైందని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆ స్థలాన్ని తిరిగి పంచాయతీకి అప్పగించాలని కోరారు. అత్తిలి మండలం స్కిన్నేరపురం గ్రామానికి చెందిన ఆకుమర్తి సత్యనారాయణ అర్జీని ఇస్తూ ప్రస్తుతం ఉన్న గ్రామంలో ఉన్న స్మశాన వాటిక అవసరాలకు సరిపోవడం లేదని, స్మశాన వాటికకు అదనపు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు -ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి



మంత్రాలయం , మార్చి 17, (శ్రీచక్ర) : పది పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడికి గురుకావొద్దని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సూచించారు. సోమవారం పది పరీక్షలు ప్రారంభంకానున్న నేపథ్యంలో మంత్రాలయం నియోజకవర్గంలోని విద్యార్థులు తమ ఆశీస్సులు అందజేశారు. మీ ఉజ్వల భవిష్యత్ కు మొదటి మెట్టు ఈ పది పరీక్షలు అని , కచ్చితంగా పాస్ అవుతాం అని సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలన్నారు. ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని , ఆందోళన చెందవద్దన్నారు. పరీక్షలు చక్కగా రాసి మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులు , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువస్తారని ఆకాంక్షించారు.

### పెద్దకడుబూరు మండలంలోని పలు రకాల సమస్యలపై ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి,

### ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్,



ఎమ్మిగనూరు,మార్చి, 17 (శ్రీ చక్ర):- పెద్దకడుబూరు మండలంలోని రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పెద్దకడుబూరు మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న మాట్లాడుతూ రాష్ర్ర ప్రభుత్వం పెద్దకడుబూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిందన్నారు. కానీ నేటి వరకు ఖరీఫ్,రబీ సీజన్లు గడుస్తున్న రైతులకు నష్టపరిహారం ఇప్పటివరకు అందలేదని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలోని ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా రైతులకు నేటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ రైతు భరోసా కింద రైతులకు 20 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు కూడా పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. కరువు మండలాల్లోని రైతులకుసబ్సిడీకిందవిత్తనాలు ,ఎరువులు,పురుగుమందులు రాష్ట్ర ప్రభుత్వమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు హనుమంతన్న,నాయకులు పెద్దారెడ్డి,ఐ.ఎఫ్.టి.యు నాయకులు ఎస్.బాలరాజు,బాబు ,పి.వై.ఎల్ నాయకులు మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు -20 మంది విద్యార్థులు గైర్హాజరు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన మంత్రాలయంసిఐ

మంత్రాలయం , మార్చి 17, (శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయం లో పది పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మంత్రాలయం లోని పరిమళ విద్యానికేతన్ పాఠశాల లో ఏ సెంటర్ లో 319 మందిగాను 315, బి' సెంటర్ లో 314 మందిగాను ,308, అలాగే మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 250 మందిగాను 244, మంది ,సెంట్ థామస్ మార్తోమా పాఠశాలో 215 మందిగాను 211 మంది హాజరైనట్లు యంఈఓ-2 రాఘన్న తెలిపారు. మంత్రాలయం మండల మొత్తం 1098 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాక మొత్తం 20 విద్యార్థులు గై హాజరయ్యారనీ ఎంఈఓ తెలిపారు. సెంట్ థామస్ మార్తోమా పాఠశాల వద్ద మంత్రాలయం సిఐ రామానుజులు ,ఎస్సై కానిస్టేబుల్ రాఘవేంద్ర ఇతర సిబ్బందితో పరీక్షా పర్యవేక్షణాధికారి కె. లచ్చుప్ప తో కలిసి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



శ్రీచక్ర

మంగళవారం 18-03-2025

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్




మంత్రాలయం, మార్చి 17(శ్రీచక్ర) : నియోజవర్గం లో ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని సోమవారం ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యెబు, దావీదు,అనీల్,నాతానియేల్,ఇశ్రాయిల్, అనంద్,బబ్లు, అబ్రాహాము, బాలు, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాసంఘాలను కలుపుకొనిఅంగరంగ వైభవంగా జరగబోతున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మంత్రాలయంలో ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని ఎమ్మార్వో ఆఫీస్ పక్కన సభ స్థలం ఏర్పాటు చేసి వృద్ధులకు, వితంతువులకు వస్త్రాలు దానం చేసే కార్యక్రమం కూడా చేస్తామని వారు తెలియజేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ప్రతి ఒక్కరు సహకరించి భారీ ఎత్తు తరలి రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు శిక్షణ కార్యక్రమము








కర్నూలు లీగల్, మార్చి 17 (శ్రీ చక్ర ): రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో కర్నూలు, నంద్యాల జిల్లాల న్యాయవాదులకు మరియు ఎన్.జి.ఓలకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి.కబర్ది జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం హైకోర్ట్ అన్ని జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం ప్రవేశ పెట్టాలని తీర్మానించింది అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు మధ్యవర్తిత్వంపై న్యాయవాదులు, యన్.జి.ఓలకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షకులు సురేష్ మరియు జ్యోతి గోపి నాధన్ల చే శిక్షణా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆనంతరము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీని వల్ల కోర్ట్ లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమములో కర్నూలు, నంద్యాల జిల్లాల న్యాయవాదులు యన్.జి.ఓలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు విద్యార్థుల కోసం బయట ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు





కోట మార్చి 17 (శ్రీచక్ర ): పదో తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం అవడం జరిగింది.కోట మండలంలో ఆరు కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు స్థానిక ఎంఈఓ దారా.మస్తానయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం పదో తరగతి విద్యార్థులు తెలుగు పరీక్షను రాసి పరీక్షా కేంద్రాల నుండి సంతోషంగా బయటకు రావడం జరిగింది.ఈ మేరకు మండలంలోని ఆరు కేంద్రాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది.

# సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదు

## రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం పూర్తి కావాలిXజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మార్చి 17 (శ్రీచక్ర): సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదని, పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 10, సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 15, డిఎస్ఓకు సంబంధించి 3, ఎడి సర్వే కు సంబంధించి 2, డీఆర్డిఏ పిడి కు సంబంధించి 2, జిల్లా పరిషత్ సీఈఓ, డిఎంహెచ్ఓ, డి పి ఓ, గిరిజన సంక్షేమ శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,, జిల్లా రిజిస్ట్రార్, హౌసింగ్ పిడి లకు సంబంధించి ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వీటిని పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రెవెన్యూ శాఖ లో ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని, పరిష్కారంపై శ్రద్ధ చూపాలని, జాప్యం చేయకూడదని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు..ఈ అంశంపై సంబంధిత అధికారులతో మాట్లాడి, వేగంగా పరిష్కరించే విధంగా దృష్టి సారించాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం పూర్తి కావాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు..రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలకు సంబంధించి కృష్ణగిరి తహసిల్దార్ వద్ద 43, కర్నూలు ఆర్డీఓ వద్ద 37, పత్తికొండ ఆర్డిఓ వద్ద 12, మద్దికెర తహసిల్దార్ వద్ద 11, ఓర్వకల్లు తహసిల్దార్ వద్ద 9 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, అలాగే మిగిలిన మండలాల్లో కూడా సింగిల్ డిజిట్ లో పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు... సచివాలయాల ద్వారా నిర్వహించే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి. సచివాలయాల ద్వారా నిర్వహించే పనులను పెండింగ్ లేకుండా వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ లను ఆదేశించారు..మండల స్పెషల్ ఆఫీసర్లు మండలాలకు వెళ్లి, ఆధార్ వెరిఫికేషన్ తదితర కార్యక్రమాలకు సంబంధించి ఆయా మండలాల్లో, సెక్రటేరియట్ వారీగా పెండింగ్ లో ఉన్న వివరాలపై సమీక్షించి సాయంత్రం లోపు నివేదిక అందచేయాలని ఇవ్వాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్ లను ఆదేశించారు... ఆధార్ వెరిఫికేషన్ కు సంబంధించి 3 వేల 700 పెండింగ్ లో ఉన్నాయని, ఏ సెక్రటేరియట్ నుండి పెండింగ్ ఉన్నాయో చూసి, వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, తుగ్గలి, సి. బెళగల్, హొళగుంద మండలాలు చాలా వెనుకబడి ఉన్నాయన్నారు.. ఈ అంశాలపై 90 రోజుల నుండి సమీక్ష నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ కొన్ని మండలాలు వెనుకబడి ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..సచివాలయం వారీగా సమీక్షించి, మూడు నెలల్లో పురోగతి చూపకపోతే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు... మండల స్పెషల్ ఆఫీసర్ లు తరచు మండలాలకు వెళ్లి, సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్పీ సీఈవో, డీపీఓ కూడా ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు



కర్నూలు, మార్చి 17 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఆయా పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ చేపట్టడం, పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు, పరీక్షల నిర్వహణ ఆయా స్కూళ్ల సిబ్బంది మినహా ఎవర్నీ ఆ పరిసర ప్రాంతాల్లోకి రాకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీసు శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.




## సబ్సిడీ వ్యవసాయ పనిముట్లుకు రైతులు దరఖాస్తు చేసుకోండి టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘువేంద్రరెడ్డి



మంత్రాలయం , మార్చి 17,(శ్రీచక్ర) : రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద ఇచ్చే వ్యవసాయ పనిముట్లు ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీ కింద చేతిపంపులు , పెట్రోల్ పంపులు , ట్రాక్టర్ ఇంప్లిమెంట్స్ పవర్ టిల్లర్ వంటి పరికరాలు అందజేస్తుందన్నారు. ప్రతి చిన్న , సన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తమతమ గ్రామాల్లో ఉన్న వ్యవసాయాధికారులు లేక మండల వ్యవసాయాధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో రైతులకు ఒకటి కూడా సబ్సిడీ పథకాలు అందించలేదన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలి Xపోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, మార్చి 17 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 115 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని కర్నూలు పుడ్ కార్పోరేషన్ లో కంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసం చేసిన కేసులో కర్నూలు కు చెందిన జహీర్ భాషా, అయేషా భాను, జాకీర్ భాషాలు అరెస్టు అయి , కండిషన్ బెయిల్ పై విడుదలయ్యారు. నిందితులను విచారణ చేసి , దర్యాప్తులు పకడ్బందీగా చేసి , బాధితులకు న్యాయం చేయాలని కర్నూలు, వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన సిద్దయ్య ఫిర్యాదు చేశారు. మేము వృద్దులం. నాకు తెలియకుండా నా కుమారుడు పెద్ద మద్ది లేటి, మనవడు మధు కలిసి నా పొలాన్ని వారి పేరు మీద ఆన్ లైన్ అడంగల్ చేసుకున్నారని, పొలం తప్ప వేరే జీవనాధారం లేదని న్యాయం చేయాలని కోడుమూరు మండలం, ప్యాలకుర్తి గ్రామానికి చెందిన కె. ఎంకన్న ఫిర్యాదు చేశారు. డిఆర్ డిఎ వెలుగు డిపార్ట్ మెంట్ లో పని చేస్తున్న వెంకటరత్నం సిసి గారు స్కీముల పేరు చెప్పి ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పి , డబ్బులు తీసుకొని మోసం చేశారని హాలహార్వికి చెందిన శీలం నాగమ్మ ఫిర్యాదు చేశారు. అదనపు కట్నం తీసుకురావాలని అత్త, మామ, బావలు వేధిస్తున్నారని పత్తికొండ పట్టణం కు చెందిన వి . రమా దేవి ఫిర్యాదు చేశారు. మా అన్న అనిల్ కుమార్ నా ప్రమేయం లేకుండా పెద్దల ఆస్థిని తప్పుడు ధృవపత్రాలు సృష్టించి , పెంచికలపాడు దగ్గర ఉన్న స్థలాన్ని రాజశేఖర్ కు రిజిస్ట్రేషన్ చేశారని, సహకరించిన ఉద్యోగులపై కూడా చర్యలు తీసుకోవాలని కర్నూలు విఠల్ నగర్ కు చెందిన రేణుక ఫిర్యాదు చేశారు. పిల్లల చదువుకోసం చీటిలు వేసి దాచుకున్న డబ్బులను ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న జోహారాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, ఇందిరమ్మగృహాలకు చెందిన చాకలి రామచంద్రుడు ఫిర్యాదు చేశారు. మాదేవి కుటుంబ సభ్యులు డ్రైనేజీ కాలువలో నీటిని పోయకూడదని కాల్వలో మట్టి , రాళ్ళు వేసి ఇంటి దగ్గర గొడవ చేశారని , పొలంకి వెళ్ళేటప్పుడు దారి లేదని దాడి చేస్తున్నారని క్రిష్ణ గిరి మండలం, కటారికొండ గ్రామానికి చెందిన సరోజ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.



## ప్రాధాన్యత క్రమంలో వసతుల కల్పన నగర పాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

కర్నూలు, మార్చి 17 (శ్రీచక్ర): నగరంలో వివిధ కాలనీల్లో మౌలిక వసతులను ప్రాధాన్యత క్రమంలో కల్పిస్తామని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 12 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివీ కృష్ణ మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ సత్యనారాయణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు క్రిస్టోఫర్, వాజిద్, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కనుపూరు బస్సుల రూటు పై సమీక్షా సమావేశం




కోట మార్చి 17 (శ్రీచక్ర) : శ్రీ కనుపూరు ముత్యాలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 25 నుండి 28 వరకు నిర్వహిస్తున్నట్లు అందరికీ తెలిసిందే. అయితే ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని స్థానిక తాహాసిల్దార్ కార్యాలయంలో తాహాసిల్దార్ కటారి.జే.జే.రావు ఆధ్వర్యంలో శ్రీ కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ చిల్లకూరు. దశరధరామిరెడ్డి,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి,తదితర కమిటీ సభ్యులు,ఆర్టీసీ డిపో మేనేజర్ పెంచలయ్య,తదితర ఆర్టీసీ సిబ్బంది,స్థానిక ఎస్సై పవన్ కుమార్ లతో కనుపూరు జాతర బస్సుల రాకపోకలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ప్రస్తుతం కోట పట్టణంలో రోడ్లు నిర్మిస్తున్నందువల్ల రాకపోకలకు పూర్తి అంతరాయం ఏర్పడుతుంది.దీనితో కనుపూరు కు బస్సులును ఏ వైపు నుండి రవాణా సౌకర్యం కల్పించాలి అనే విషయాలపై క్షుణ్ణంగా చర్చించారు. ఈ నేపథ్యంలో బస్సులను వెంకన్నపాలెం నుండి ఉచ్చూరువారి పాలెం,కర్లపూడి,బల్లవోలు మీదుగా బస్సులను నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు కే.జే జే రావు తెలిపారు. అంతేకాకుండా భక్తులకు మిగతా ఏ ఏ మార్గం అనుకూలంగా ఉంటాయో పరిశీలించి ఆయా మార్గాలు గుండా బస్సుల రవాణా సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాపారెడ్డి. పురుషోత్తం రెడ్డి,ఇరిగేషన్ ఏఈ మునిరత్నం,ఆర్టీసీ ఇన్స్పెక్టర్ ఐ.క్రిష్ణమ్మ, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి బీద.రవిచంద్ర ను కలిసిన వాకా విజయభాస్కర్ రెడ్డి





కోట మార్చి 17 (శ్రీచక్ర) : కోట మండలంలోని విద్యానగర్ కు చెందిన సీనియర్ టీడీపీ నాయకులు వాకా.విజయభాస్కర్ రెడ్డి ఎమ్మెల్సీ గా ఎన్నికైన బీద రవిచంద్ర ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి బీద.రవిచంద్ర విద్యానగర్ కు చెందిన టీడీపీ నాయకులు వాకా.విజయభాస్కర్ రెడ్డి తో పాటు ఉన్న టీడీపీ నాయకులుతో ప్రస్తుత రాజకీయాలును గూర్చి చర్చించారు.బీద రవిచంద్ర ను కలిసిన వారిలో సుబ్రహ్మణ్యం,మురళి,తదితరులు ఉన్నారు.

## ఉచిత కంటే వైద్య శిబిరానికి విశేష స్పందన కంటి వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో పేదలు హాజరు

కోట మార్చి 17 (శ్రీచక్ర): కోట మండలంలోని విద్యానగర్ లో ఉన్న సాయిబాబా మందిరం వద్ద నెల్లూరు సుశీల నేత్రాలయ ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా క్యాంప్ ను ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో నెల్లూరు సుశీల నేత్రాలయ చైర్మన్ డాక్టర్ పి.సుధాకర్ రావు,డాక్టర్ వి. సువర్ణ లు పాల్గొన్నారు.ఈ శిబిరంలో 200 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. అయితే 70 మందికి కంటి శుక్లములు ఉన్నట్లు కంటి డాక్టర్ లు గుర్తించి శస్త్రచికిత్స కొరకు నెల్లూరు కు పంపడం జరిగింది.అనంతరం డాక్టర్ పి సుధాకర్ రావు, డాక్టర్ సువర్ణ లు మాట్లాడుతూ కంటి సమస్యలు తో ఎక్కువమంది బాధపడుతున్నారన్నారు. అంతేకాకుండా విద్యానగర్ లో కంటి ఆసుపత్రి లేకపోవడంతో ఈ శిబిరాన్ని అధిక సంఖ్యలో పేదలు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.పలువురు కంటి రోగులకు ఉచితంగా మందులు, భోజనం,రవాణా సౌకర్యం కల్పించామన్నారు.కంటి శుక్లములు ఉన్నవారిని నెల్లూరు సుశీల నేత్రాలయ ఆసుపత్రి కి తరలించి అత్యాధునిక పరికరాలతో నిపుణులైన డాక్టర్లు చే ఆపరేషన్ చేయించి చక్కటి చూపును అందించడం జరుగుతుందన్నారు.ఈ శిబిరానికి సహాయ సహకారాలు అందించిన సాయిబాబా ఆలయ సిబ్బంది సూర్యనారాయణ,వెంకట సుబ్బయ్య ల వారి కుటుంబసభ్యులకు సుశీల నేత్రాలయం చైర్మన్ డాక్టర్ పి.సుధాకర్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు





# ప్రభుత్వ భూములను దళితులకు పంచిపెట్టాలి

**రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డిపి పోలయ్య**
**ప్రభుత్వ భూముల్లో ఉన్న, నిషేధిత బోర్డులను తొలగించాలి**






శ్రీ చక్ర ప్రతినిధి నెల్లూరు మార్చ్ 17 అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సైదాపురం మండలం, ఉటుకూరు గ్రామంలో దళితుల ఆక్రమణలో వున్న ప్రభుత్వ భూములపై అక్రమంగా పెట్టిన నిషేద బోర్డులను తొలగించి దళితుల భూములకు యాజమాన్య హక్కు కల్పించాలని, భూస్వాములు, పెత్తందారుల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను దళితలకు ఇతర పేదలకు పంచి పట్టాలు ఇవ్వాలని, పేదలు సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయము వద్ద ధర్నా చేసి జిల్లా కలెక్టరు వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.పి పోలయ్య మాట్లాడుతూ పోరాటాల ద్వారానే భూస్వాములు, పెత్తందారుల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను స్వాధీనం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలో దళితుల పై పోలీసుల వేదింపులు, భూ ఆక్రమణలు అధికార పార్టీ అండదండలతో ఎదేచ్ఛగా కొనసాగుతున్న వాటిని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఉటుకూరు గ్రామములో వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీకి గ్రామ సర్వే నెం. 359-పి1 లో 60 ఎకరములు ప్రభుత్వ భూమిని మైనింగ్ లీజుకు కొరకు అప్లై చేసుకున్నారన్నారు, ఇంకా ఇ.సి. కుడా పెండింగ్ లో వుందన్నారు. ఈ నేపథ్యంలో సర్వే నెం. 359-పి2 లో 50 ఎకరములు ప్రభుత్వ భూమిని దళితులు భూమిని ఆక్రమించి చెట్టు పుట్ట తొలగించే క్రమములో పోలీసు వారు దళితులను భూమిలోనికి వెళ్ళనివ్వకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. మరోవైపున సైదాపురం తహశీల్దారు వారు దళితుల ఆక్రమణలో వున్న ప్రభుత్వ భూములపై నిషేధ బోర్డులు పెట్టి దళితులను భూములోనికి వెళ్ళనివ్వకుండా చేస్తున్నారు, అదే సర్వే నెంబరు గల ప్రభుత్వ భూమిలో భూస్వాములు, పెత్తందారుల, ప్రభుత్వ అధికారులు అక్రమంగా పది ఎకరముల చొప్పున ఆక్రమణ చేసి వ్యవసాయం చేస్తుంటే ఆ భూముల పై నిషేద బోర్డులు పెట్టకుండా వారికి వ్యవసాయం చేసుకొనే అవకాశం కల్పించడం దారుణమన్నారు. వెంటనే జిల్లా కలెక్టరు స్పందించి అక్రమంగా పెట్టిన నిషేద బోర్డులను తొలగించి దళితుల భూములపై దళితులకు యాజమాన్య హక్కు కల్పించాలని, భూస్వాములు, పెత్తందారుల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి లేని నిరుపేదలకు భూమిని పంచి పట్టాలు ఇవ్వాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో అఖిల భారత రైతు కూలీల సంఘం జిల్లా నాయకులు పందిటి వెంకటయ్య, భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్షులు కె. రమేష్ , ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు బి. మమత, పి.అనూష, ఎ.నాగమణి మరియు నాయకులు పి.పెంచలయ్య, పి. కోటయ్య, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

**పోలీసు పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 11 అర్జీల స్వీకరణ ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలి:- జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ,**




భీమవరం మార్చి 17( శ్రీ చక్ర)ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరల మరల అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ గారు స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 11 అర్జీలను ఎస్పీ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు ,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు జిల్లా మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మద్ ఉన్నీషా మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇష్టపడి కష్టపడి చదవాలి: డా. చప్పిడి




రామచంద్రపురం, మార్చి 17 (శ్రీచక్ర)ప్రతి విద్యార్థి ఇష్టపడి కష్టపడే విద్యను అభ్యసించాలని డాక్టర్ సప్పి వెంకటేశ్వర పేర్కొన్నారు.ఈమేరకుకాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చింతపల్లి గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు అలయన్స్ క్లబ్ అఫ్ కాకినాడ పద్మారావ్ క్లబ్ అధ్యక్షులు పెంకే శివ అధ్యక్షతన, స్కూల్ ప్రధానోపాధ్యాయులుఎమ్. వి. ఎస్ రామారావు, స్కూల్ ఉపాధ్యాయురాలు ఎం. వరలక్ష్మి సమక్షంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్స్, పెన్సిల్, స్కేల్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిధిగా అలయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై మాటూరి శిరీష, గౌరవ అతిథిగా జిల్లా ఉప గవర్నర్ అలై పెంకే గోవిందరాజు లు పాల్గొన్నారు ఈ సందర్భంగా డా. చప్పిడి మాట్లాడుతూ త్వరలో 10వ తరగతి పూర్తిచేసుకుని పబ్లిక్ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతివిద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం సమయాన్ని చదువుకు కేటాయించి ఇష్టపడి చదివితే ఎటువంటి పరీక్షలలో అయినా మంచి ఫలితాలు సాధించవచ్చని అలాగే పరీక్షలు దగ్గరపడుతున్నాయని వత్తిడికి గురికాకుండా ఏ సమయంలో ఏ సబ్జెక్ట్ చదవాలో ఒక టైం టేబుల్ వేసుకుని అలాగే రాత్రి ఎక్కువ సమయం వరకు చదవడం కాకుండా ఉదయం త్వరగా నిద్రలేచి చదవడం వలన మెదడు బాగా పనిచేయడమే కాకుండా ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు . భవిష్యత్తులో విద్యా పరంగా ఏ మార్గాన్ని ఎంచుకోవాలన్నా 10వ తరగతి పూర్తిచేశాకే అని విద్యార్థులంతా పరీక్షలు అనంతరం మీకు ఇష్టమైన మార్గాన్ని ఎంచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని అన్నారు. స్కూల్ హెచ్ ఎం రామారావు మాట్లాడుతూ కాకినాడ నుండి అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంతదూరం వచ్చి ఎగ్జామ్ కిట్లను అందజేయడం చాలా గొప్పవిషయం అని ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహకాన్ని ఇస్తాయని అన్నారు. అనంతరం సుమారు 100 మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్లను ముఖ్య అతిథుల చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి. సి ఎస్ అలై కిరణ్ కుమార్, డిసి అలై వనుం ఉపేంద్రనాథ్, అలై నీలపాల శ్రీనివాస్, అలై కొత్త శ్రీరాములు, అలై కుమార్. ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెచప్పుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు.డాక్టర్ చప్పిడి.వెంకటేశ్వరరావు



రామచంద్రపురం, మార్చి 17 (శ్రీచక్ర) తెలుగు ప్రజల గుండెచప్పుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని ప్రతి తెలుగువారి గుండెల్లో ఆయన ఎల్లప్పుడూ ఉంటారని పాయకరావుపేట నియోజకవర్గ అబ్జర్వర్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఎం సెంటర్లో గల పొట్టి శ్రీరాములు గారి కౌన్సిల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. . బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడితోపాటు డైరెక్టర్ పెంకె వెంకటేష్ పెంకె జగదీష్ మరియు పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జయ కృష్ణ తో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ భాషా ప్రయోగ రాష్ట్రాల ఏర్పాటుకు ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు మన పొట్టి శ్రీరాములు అని ఆయన స్థానం తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పుడూ ఉంటుందని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు ఆయన చరిత్రను పిల్లలు ప్రతి ఒక్కరు చదివి తెలుసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు .కార్యక్రమంలో మాధవపట్నం ఉపసర్పంచ్ పిల్లి శ్రీనివాస్ బీసీ వెల్ఫేర్ ఆఫీసు నుండి ప్రసాద్ మరియు నోడల్ ఆఫీసర్ లల్లి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బిసివైపార్టీ ఇంచార్జి 10వేలు ఆర్థిక సహాయం.కుటుంబానికి అండగా ఉంటాం ఇన్చార్జి బర్ల శ్రీ నివాస్.

రామచంద్రపురం, మార్చి 17 ( శ్రీచక్ర) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వంటిపాటి వీరేంద్ర కుటుంబానికి రామచంద్రపురం బిసివై పార్టీ ఇన్చార్జి బర్ల శ్రీ నివాస్ యాదవ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈమేరకు ఆయన ఆదివారం మాట్లాడుతూ ఐ.పోలవరం మండలం కొమరగిరి వద్ద జాతీయ రహదారిపై ముమ్మిడివరం మట్టాడిపాలెం యాదవ్ కులానికి చెందిన వంటపాటి వీరేంద్ర రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషయంతెలిసిన తాను తమపార్టీ శ్రేణులతో కలిసి పరిస్థితిని తెలుసుకోవడం జరిగిందన్నారు.అలాగే మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా ఐ.పోలవరం పోలిస్టేషన్ లో ఇరువర్గాలతో సంప్రదించి చూడటం జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా ఇన్చార్జి శ్రీనివాస్ కు ఆగ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేసారు



## పెంటపాడు మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ ఛైర్పర్సన్ ఘంటా పద్మ శ్రీ.



పెంటపాడు/ తాడేపల్లిగూడెం మార్చ్ 17( శ్రీ చక్ర) పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండల పరిషత్ కార్యాలయన్ని సోమవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ. ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా హాజరుబట్టి, పలు రికార్డ్ లను పరిశీలించారు. కార్యాలయ పరిసరాల పరిశుభ్రతగా ఉంచాలని అదేశించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ బాలాజీ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం..

జీలుగుమిల్లి మార్చి 17( శ్రీ చక్ర)ఏలూరు జిల్లా జీలుగుమిల్లిమండలం వ్యాప్తంగా పది పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బర్రింకలపాడు లోని గిరిజన గురుకుల పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ రెండు పరీక్ష కేంద్రల వద్ద మొత్తం 417 మంది విద్యార్థులకు గాను 385 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఎమ్ ఇ ఓ 2 ఎస్ . బుచ్చయ్య తెలిపారు. 32 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రం లో ఎటువంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండ పటిష్ఠ భద్రత ను ఏర్పాటు చేసినట్లు ఎస్ ఐ నవీన్ కుమార్ తెలిపారు.

## పీసా చట్టం పై శిక్షణా తరగతులు ప్రారంభం








జీలుగుమిల్లి మార్చి 17 ( శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 17 .3 .2025 నుండి 25 .3 .2025 వరకు పీసా చట్టం యొక్క శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ డైరెక్టర్ జె. రామనాదం. హాజరయ్యారు ఈ కార్యక్రమంలో జె. రామనాదం మాట్లాడుతూ పీసా చట్టం పై ప్రజా ప్రతినిధులకు కొత్తగా ఎన్నికైన పిసా చట్టం గ్రామసభకు ఎన్నికైన ఉపాధ్యక్షులు కార్యదర్శులు స్వయం సహాయక సంఘాల లీడర్లకు సచివాలయం సిబ్బంది మరియు మండల స్థాయి అధికారులు అవగాహన కలిగి ఉండాలనిసూచించారుఈ కార్యక్రమంలోడిటిఎమ్ప్రసంగి రాజు. మండల పరిషత్ అధికారి కె. వెంకటలక్ష్మి. విస్తరణ అధికారి పి ఆర్ అండ్ డి ఆర్. టి. నిఖిల్ మధు చరణ్. ఎంపీపీ కోర్స పోశమ్మ . జడ్పీటీసీ మల్లం వసంతరావు. సర్పంచులు ఎంపీటీసీలు పీసా కమిటీ సభ్యులు మరియు డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సురేష్ అకాల మృతి పట్ల మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి

రామచంద్రపురం, మార్చి 17(శ్రీచక్ర)రామచంద్రపురం మండలం నెలపర్తిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,యూనిట్ ఇంచార్జ్ వల్లూరి సురేష్ అకాల మరణ పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు దృష్ట్యా అమరావతిలో ఉన్న మంత్రి సుభాష్ వల్లూరి సురేష్ మరణ వార్త విని చలించి పోయారు. అందరిని కలుపుకుని వెళ్లే మనస్తత్వంతో పాటు, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించిన సురేష్ సేవలు, చేసిన కృషి ఎప్పటికి మరచిపోలేమన్నారు. నిబద్ధత, గొప్ప వ్యక్తిత్వం కలిగిన నాయకుడ్ని కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు మంత్రి సుభాష్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వమ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నట్టు తెలిపారు. అలాగే ఈసందర్భంగా ఆయున సత్యం , రామచంద్రపురం నియోజవర్గంలోని కూటమి నాయుకులు, కార్యకర్తలు అకాల మరణం పొందన సురేష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## తొలిరోజు ప్రశాతం–నూరు శాతం హాజరు

### డిఇవో రమేష్ పరిక్షా కేంద్రాలు తనిఖీలు.





కాజులూరు, మార్చి 17(శ్రీచక్ర)సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమై పదవతరగతి పరిరక్షకులకు కాజులూరు మండల పరిధిలో నూరు శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.దీంతో మండలంలో కాజులూరు,గొల్ల పాలెం, కుయ్యేరు పరిక్షా కేంద్రాల్లో తొలిరోజు ప్రశాంతంగా ముగిసింది.580మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరై తెలుగు పరిక్షను ఉత్సాహం వ్రాసారు.ఈసందర్భంగా మండల విద్యాశాఖ అధికారి డి.డేవిడ్ మాట్లాడుతూ ఈ రోజు జరిగిన తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు.పరీక్షా కేంద్రాల పరిశీలనలో లోపాలు లేకుండా చూస్తున్నామని,ఎప్పటికప్పుడు సిఎస్,డివోలతో కాంటాక్ట్ లో ఉండి సమాచారం తెలుసుకుంటునతనట్లు ఆయన అన్నారు.ఇదిఇలా ఉండగా మండలంలో జరిగిన పరీక్షా కేంద్రాల్లో కాకినాడ డిఇవో టి.రమేష్ తనిఖీ చేసారు అలాగే మండల విద్యాశాఖ కార్యాలయంలో కూడా ఆయన విజిటింగ్ చేసి విద్యాశాఖకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.మంజేరు విద్యార్థులకు సర్పంచ్ ఆటో సౌకర్యం.కాజులూరు మండలం మంజేరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు రవాణా సౌకర్యం లేకపోవడంతో ఆ గ్రామ సర్పంచ్ గుంటూరి అప్పారావు ఆటో సౌకర్యం కల్పించారు.దీంతో ఆయన ఏర్పాటు చేసిన ఆటోలు ఎక్కి విద్యార్థులు గొల్లపాలెంలో ఏర్పాటు చేసిన పరిక్షా కేంద్రానికి సకాలంలో చేరి పరిక్ష ప్రశాంతంగా వ్రాసారు.ఈసందర్భంగా సర్పంచ్ అప్పారావు అని ఆగ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన డా. కొప్పుల విజయ్ కుమార్, డా. హిప్నో పద్మా కమలాకర్





ముషీరాబాద్, మార్చి 17 (శ్రీచక్ర): ముషీరాబాద్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్, ప్రముఖ సైకాలజిస్ట్, హిప్నో థెరపిస్ట్ డా. పద్మా కమలాకర్ తమ హ్యూమన్ రైట్స్ ప్రతినిధులతో కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ హాస్పిటల్ సిబ్బంది రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. హాస్పిటల్ లో సిబ్బందికి నీళ్ల సమస్యలు ఎక్కువగా ఉండడంతో కొప్పుల విజయ్ కుమార్ గారు వెంటనే స్పందించి మోటార్ ఏర్పాటు చేయించి నీటి సమస్య లేకుండా చేశారని డా. పద్మా కమలాకర్ అన్నారు. తాము కొన్ని నెలలుగా నీటి సమస్యతో ఇబ్బంది పడ్డామని, ఇప్పుడు మాకు ఆ సమస్య లేకుండా చేసిన విజయ్ కుమార్ గారికి కృతజ్ఞతలు అని సిబ్బంది పేర్కొన్నారు. ఉద్యోగులకు ఎప్పుడు ఎటువంటి సమస్య ఉన్నా తాను అండగా ఉంటామని విజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డా. నోముల సంపత్ గౌడ్, ఉభయ రాష్ట్రాల ఇంచార్జి గాజుల వేణు కుమార్, తెలంగాణా జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, హైదరాబాద్ సిటీ వర్కింగ్ కమిటీ చైర్మన్ డా. తుమ్మ శశిధర్, సిటీ సెక్రటరీ నన్నపనేని శ్రీహర్ష, డైరెక్టర్ రామన్, నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ బోయిని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కాజులూరు, మార్చి 17(శ్రీచక్ర)కాజులూరు రెవిన్యూ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తహాశీల్దారు రవీంద్రనాథ్ ఠాగూర్ కోరారు. సోమవారం రెవిన్యూ కార్యాలయ ఆవరణలో సిబ్బంది ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహాశీల్దారు రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్న తరుణంలో విరివిరిగా చలివేంద్రాలు ఏర్పాటు చెయ్యాల్సి ఉందన్నారు. ఇందుకోసం దాతలు ముందుకు రావాలన్నారు. రెవిన్యూ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా కార్యాలయానికి వచ్చే సందర్శకులతోపాటు స్థానికులకు, ప్రయాణికులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## ఓర్వకల్ ఎయిర్ పోర్టుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని వినతి

ఢిల్లీ, మార్చి 13 (శ్రీచక్ర): నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సోమవారం డిల్లీలో కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి ఓర్వకల్ విమానాశ్రయానికి స్వతంత్ర సమరయోధుడు, సీమ ముద్దుబిడ్డ “ఉయ్యాలవాడ నరసింహారెడ్డి” పేరు పెట్టాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం తరఫున బైరెడ్డి శబరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం సీమ ప్రాంత ప్రజల ఆశయానికి అనుగుణంగా ఉండేలా చేస్తుందన్నారు.



# అమరావతికి రీ లాంఛ్ ....



విజయవాడ, మార్చి 17, ఏపీ కలల రాజధాని అమరావతి స్వయం సమృద్ధి ప్రాజెక్టుగా ఘనంగా రీలాంఛ్ కాబోతోంది. ఒక్కసారి పనులు మొదలు పెట్టి మూడేళ్లలో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం పట్టుదలగా ఉంది.ప్రధాని చేతుల మీదుగా రీలాంఛ్ కు రెడీ అవుతోంది. అవును ఆంధ్రుల కలల రాజధానికి కొత్త రెక్కలు వచ్చేశాయ్. ఇప్పుడు ఎలాంటి ఆటంకాలు లేవ్. అడ్డంకులు అసలే లేవు. గ్రహణాలన్నీ వీడిపోయాయ్. రోడ్ మ్యాప్ క్లియర్ గా ఉంది. టార్గెట్ కనిపిస్తూనే ఉంది. అందాల్సిన నిధులు వస్తూనే ఉన్నాయి. చేయాల్సిన పనులు ఖరారయ్యాయ్. కలల్ని సాకారం చేస్తూ అద్భుతమైన, అందమైన రాజధాని అమరావతి సాక్షాత్కారం చేసుకునేందుకు రీస్టార్ట్ అవుతోందిఅమరావతికి ఇప్పుడు అన్నీ మంచి శకునాలే కనిపిస్తున్నాయి. 2028 నాటికి రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. అన్ని పనులను మరికొద్ది రోజుల్లోనే ఒకేసారి మొదలు పెట్టి రాజధాని నిర్మాణ పనుల్ని రీలాంఛ్ చేయబోతోంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పనుల్ని అట్టహాసంగా మొదలు పెట్టబోతోంది చంద్రబాబు ప్రభుత్వం. ఆంధ్రుల ఆశల్ని సజీవంగా ఉంచుతూ సరికొత్త రాజధానిని ఆవిష్కరించేందుకు పెద్ద ముందడుగు పడబోతోంది. ఇక ఒక్కసారి పని మొదలైందంటే ఆగేదే లేదు. ఎక్కడా తగ్గేదే లేదు. 2028 దాకా నాన్ స్టాప్, అన్ స్టాపబుల్ అంతే.నిజానికి అమరావతి కాల పరీక్షకు తట్టుకుని నిలబడింది. గతంలో చేపట్టిన నిర్మాణాలు స్ట్రాంగ్ గానే ఉన్నాయని టెక్నికల్ కమిటీలు తేల్చాయి. అందుకే వాటి పనుల్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడమే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముందుంది. అటు చంద్రబాబు సర్కార్ కూడా ఈసారి గట్టి సంకల్పమే తీసుకుంది. అటు చూస్తే కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా పూర్తిగా ఉండడంతో కచ్చితంగా రాజధానిని నిర్మించి నిలబెట్టి జనం ముందు ఉంచేలా మాస్టర్ ప్లాన్ రెడీ చేసింది. అమరావతి అంటే తిరుగులేనిది. ఈ పేరుకు ఓ బ్రాండ్ ఉంది. స్టామినా ఉంది. అంతకు మించి హిస్టరీ ఉంది. ఎవరు వచ్చినా.. ఇంకెవరు పాలించినా.. రాజధానిగా అమరావతి చెరిగిపోని ముద్ర వేయబోతోంది. చరిత్ర సృష్టించబోతోంది. ఎన్ని కాలాలైనా సగర్వంగా చెప్పుకునేలా ఉండబోతోంది.రాజధాని ఈ ప్రాంతంలోనే ఏర్పాటవుతుందని చెప్పడమే తరువాయి. 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల త్యాగం వృధాగా పోలేదు. వారి పోరాటాలు వృధా అవలేదు. రాజధాని నిర్మాణం కోసం 64 వేల కోట్లు అవసరమవుతున్నాయ్. ఈ నిధులతో ఒక అడుగు ముందుకు పడితే మిగితా పనులన్నీ వెంట వెంటనే జరగడం ఖాయమే. ఇది సస్టైనబుల్ ప్రాజెక్ట్. రాజధాని అన్నది అవకాశాలను సృష్టిస్తుంది. ఉపాధిని పెంచుతుంది. సౌకర్యాలు తీసుకొస్తుంది. సంపదను సృష్టిస్తుంది. అంటే పెట్టిన ఖర్చు తీరడమే కాదు.. అంతకు మించి ఎవరూ ఊహించని ప్రయోజనాలను రాజధాని అందించబోతోంది.పీపుల్స్ క్యాపిటల్ అని రాజధాని అమరావతికి క్యాప్షన్ ఇచ్చారు. అంటే అందరినీ అక్కున చేర్చుకునేలా ఉపాధి అవకాశాలు పెంచేలా, ప్రపంచంలోనే టాప్–5 నగరాల్లో ఒకటిగా ఉండేలా డిజైన్ చేశారు. మోస్ట్ అడ్వాన్స్ డ్ టెక్నాలజీతో పాటు మెరుగైన మౌలిక వసతులు రాబోతున్నాయి. నెక్ట్ జెనరేషన్ క్యాపిటల్ సిటీ ఎలా ఉంటుందో అమరావతి పూర్తయ్యాక చూస్తే తెలుస్తుంది. నిజానికి రాజధాని నిర్మాణం ఎవరికీ రాని, చాలా అరుదైన అవకాశం. దీన్ని సీఎం చంద్రబాబు సంపూర్ణంగా పూర్తి చేసేలా బాధ్యత భుజానికెత్తుకున్నారు. కలల రాజధానిని సాకారం చేసి చూపిస్తామన్నారు.అమరావతిలో 40 వేల కోట్ల రూపాయల విలువైన నిర్మాణ పనులకు సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీయే సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాజధానిలో నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పూర్తికాగానే రాజధానిలో పనులు ప్రారంభం అయ్యే ఛాన్స్ ఉంది. 73 పనులకు సీఆర్డీఏ నుంచి అనుమతి వచ్చింది. 63 పనులకు టెండర్లు పూర్తి చేశారు. వాటి విలువ 39,678 కోట్లుగా ఉంది. అమరావతిలో గవర్నమెంట్ కాంప్లెక్స్ లో ఇళ్లు, భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం మొత్తంగా 64 వేల 721 కోట్లు అవసరం కానున్నాయి. వివిధ రకాల ఆదాయ మార్గాల ద్వారా అమరావతి పనులు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు రెడీ చేసి పెట్టుకుంది.అమరావతికి వరల్డ్ బ్యాంకు, ఏడీబీ బ్యాంకు కలిపి 13 వేల 400 కోట్ల రూపాయల రుణం ఇస్తుండగా, ఐఈచి బ్యాంక్ 5 వేల కోట్ల రూపాయల రుణం ఇస్తోంది. అటు హడ్కో 11 వేల కోట్లు అప్పుగా ఇవ్వబోతోంది. అయితే ఈ అప్పులను ఎఫ్ఆర్బీఎం పరిధిలోకి తీసుకురాబోమని కేంద్రం తాజాగా పార్లమెంట్ సాక్షిగా ప్రకటించింది. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలో లెక్కించకూడదని నిర్ణయించినట్లు పార్లమెంట్‌కు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి చెప్పారు.2014–19లో 131 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రతిష్ఠాత్మక సంస్థలకు 1,277 ఎకరాలు ఇచ్చారు. అయితే గత ఐదేళ్లు రాజధాని నిర్మాణం జరగకపోవడంతో ఆ సంస్థల్లో కొన్ని వెనక్కు వెళ్లాయి. భవనాలు నిర్మించుకునేందుకు ఇంట్రెస్ట్ చూపలేకపోయాయి. ఇందులో ఆర్బీఐ, బిట్స్ పిలానీ సహా కీలక సంస్థలెన్నో ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ కదలిక వస్తోంది. తాజాగా 31 సంస్థలకు 629 ఎకరాలు భూమి ఇచ్చారు. గత ప్రభుత్వం ఆర్–5 జోన్‌లో 50 వేల మందికి ఒక సెంటు భూమి అమరావతిలో ఇచ్చింది. అయితే వారికి వేరేచోట భూమి కేటాయిస్తామని కూటమి ప్రభుత్వం అంటోంది.కూటమి ప్రభుత్వం వచ్చాక 8 నెలల్లో సమస్యలు పరిష్కరించి టెండర్లు ఆహ్వానించిన పరిస్థితి ఉంది. దీన్ని ప్రయారిటీగా తీసుకోవడంతోనే ఇదంతా జరుగుతోంది. ఈనెల 17న జరిగే కేబినెట్‌లో వీటన్నింటికీ ఆమోదం పొంది వెంటనే పనులు ప్రారంభించబోతున్నారు. ఏప్రిల్ నెల నుంచి అమరావతి అభివృద్ధి పనుల్లో 20 వేల మంది పాల్గొనబోతున్నారు. ఎన్టీఆర్ విగ్రహం, ఐకానిక్ బిడ్జ్ సహా ఇంకెన్నో రాబోతున్నాయి. ఈ పనులన్నిటికీ ప్రధాని మోడీ రీలాంఛ్ చేయడం ద్వారా నాన్ స్టాప్ గా జరగబోతున్నాయి. అటు రాజధాని ప్రాంతంలో అభివృద్ధి చేసిన ప్లాట్లను మూడేళ్లలో రైతులకు అప్పగిస్తారు.

# స్పోర్ట్స్ న్యూస్

## నెట్స్‌లో మయాంక్ బౌలింగ్.. లక్నో సూపర్ జెయింట్స్ బెంగ తీరేనా..?




ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025కి రంగం సిద్ధమైంది. ఈ నెల 22 నుంచి టీ20 సమరం మొదలుకానున్నది. లక్నో సూపర్ జెయింట్స్ ఫాన్స్‌కు శుభవార్త. గాయం కారణంగా 2023 సీజన్‌కు దూరమైన ఫాస్ట్ బౌలర్ మయాంకర్ యాదవ్ త్వరలోనే జట్టుతో చేరనున్నాడు. మయాంక్ ప్రస్తుతం గాయం నుంచి కోలుకుంటుండా.. ఐపీఎల్‌లో ఆడేందుకు ఇంకా బీసీసీఐ నుంచి అనుమతి రాలేదు. గతేడాది బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌తో అరంగేట్రం చేసిన ఈ ఫాస్ట్ బౌలర్ వెన్నునొప్పితో బాధపడ్డాడు. ఆ తర్వాత బెంగళూరులో బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రీహాబిలిటేషన్‌లో ఉన్నాడు. మాయంక్ సీజన్‌కు సైతం అందుబాటులో ఉండకపోవచ్చని పలు మీడియా నివేదికలు తెలిపాయి. అయితే, తాజాగా ఏప్రిల్ రెండో వారం వరకు లక్నో సూపర్ జెయింట్స్‌తో చేరనున్నట్లు ఓ నివేదిక తెలిపింది. ప్రస్తుతం మయాంక్ నెట్స్‌లో బాగానే బౌలింగ్ చేస్తున్నాడని.. మైదానంలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మయాంక్ జట్టుతో చేరేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంటుంది.మయాంక్ త్వరలో జట్టులో చేరతాడని ఫ్రాంచైజీ ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఏప్రిల్ 11, 12 వరకు జట్టుతో చేరే అవకాశం ఉందని.. దాంతో సగం మ్యాచులకు దూరమ్యే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఇందులో ఢిల్లీ క్యాపిటల్స్, ముంబయి ఇండియన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచులు ఉన్నాయి. మయాంక్ యాదవ్ గత సీజన్లో 155 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసి వార్తల్లో నిలిచాడు. గాయం కారణంగా 2023 సీజన్‌కు దూరంగా ఉన్నాడు, కానీ, గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన తన తొలి మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత ఆర్‌సీబీతో జరిగిన మ్యాచ్‌లో మరో మూడు వికెట్ల పడగొట్టాడు. ఈ క్రమంలో రెండు వరుస మ్యాచుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. సైడ్ స్ట్రెయిన్ కారణంగా కేవలం నాలుగు మ్యాచులు మాత్రమే ఆడాడు. లక్నో ఫ్రాంచైజీ అతనిపైగా భారీగానే నమ్మకం పెట్టుకున్నది. మెగా వేలానికి ముందు రూ.11కోట్లతో మయాంక్‌ను రీటైన్ చేసుకుంది. ఈ సారి ఐపీఎల్‌లో లక్నో జట్టు తొలి మ్యాచ్‌ను 24న విశాఖపట్నంలోని వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తొలి మ్యాచ్ ఆడనున్నది. ఈ సారి రిషబ్ పంత్ నాయకత్వంలో ఢిల్లీ జట్టు బరిలోకి దిగుతున్నది.

## ఐపీఎల్ కోసం పీఎస్‌ఎల్ కాంట్రాక్టు బ్రేక్.. సౌతాఫ్రికా క్రికెటర్‌కు పాక్ బోర్డు నోటీసులు



ముంబై : సౌతాఫ్రికా ప్లేయర్ కార్బిన్ బోష్‌కు.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నోటీసులు ఇచ్చింది. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో పాల్గొనేందుకు.. షెషావర్ జల్మీ జట్టుకు అతను ఎంపికయ్యాడు. అయితే ఆ జట్టును వదిలేసి అకస్మాత్తుగా ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు ఆడేందుకు వచ్చేశాడు. దీంతో ఆ ప్లేయర్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆగ్రహంగా ఉంది. కార్బిన్ బోష్ చర్యల పట్ల పీసీబీ సంతృప్తిగా లేదు.ముంబై ఇండియన్స్ జట్టులో సౌతాఫ్రికా ప్లేయర్ లిజార్డ్ విలియమ్స్ గాయపడ్డాడు. అయితే అతని స్థానంలో కార్బిన్ బోష్‌కు ముంబై జట్టు ఛాన్సు ఇచ్చింది. కానీ ముందే పాకిస్థాన్ టీ20 లీగ్‌లో ఆడేందుకు ప్రిపేరైన కార్బిన్.. ముంబై నుంచి ఆఫర్ రావడంతో.. ఆ టోర్నీ నుంచి తప్పుకున్నాడు. దాదాపు ఒకే షెడ్యూల్‌లో పీఎస్‌ఎల్, ఐపీఎల్ ఉండడంతో.. ఇండియన్ ప్రీమియర్ లీగ్ వైపు కార్బిన్ మొగ్గుచూపాడు.పాకిస్థాన్ సూపర్ లీగ్ కోసం కాంట్రాక్టు కుదుర్చుకున్న తర్వాత మళ్లీ ఐపీఎల్‌కు వెళ్లేందుకు కార్బిన్ ఆసక్తి చూపడంతో పాక్ క్రికెట్ బోర్డు ఆ ప్లేయర్‌కు నోటీసులు జారీ చేసింది. అతని ఏజెంట్ ద్వారా ఆ క్రికెట్‌కు నోటీసులు ఇచ్చారు. కాంట్రాక్టు నుంచి వైదొలగడానికి గల ప్రొఫెషనల్ కారణాలు ఏంటో చెప్పాలని పాక్ క్రికెట్ బోర్డు తన నోటీసుల్లో ప్రశ్నించింది. నిర్దేశిత సమయంలోగా సమాధానం ఇవ్వాలని తన నోటీసులో పీసీబీ వార్నింగ్ ఇచ్చింది.ప్రతిసారి ఫిబ్రవరి-మార్చిలో ఉండే పాకిస్థాన్ టీ20 లీగ్‌ను ఈసారి చాంపియన్స్ ట్రోఫీ వల్ల ఆలస్యం చేయాల్సి వచ్చింది, ఈసారి ఆ టోర్నీని ఏప్రిల్, మే నెలలో నిర్వహిస్తున్నారు. దీని వల్ల ఆ టోర్నీ షెడ్యూల్.. ఐపీఎల్ మ్యాచ్‌లు కొన్ని ఒకే సమయంలో జరిగే అవకాశాలు ఉన్నాయి. అయితే ఐపీఎల్ వేలంలో అమ్ముడుపోని విదేశీ ఆటగాళ్లు పీఎస్‌ఎల్‌తో ఒప్పందం చేసుకున్నారు. దాంట్లో బాష్ కూడా ఉన్నాడు. కానీ ముంబై ఇండియన్స్ ప్లేయర్ లిజార్డ్ గాయపడడంతో.. బాష్‌కు పిలుపు రావడం సమస్యాత్మకంగా మారింది.

## కోహ్లీ, రోహిత్‌ను కాదు.. ఆ ఇద్దరినీ ఎదుర్కోవడం కష్టం! - చాహల్



గత కొన్ని రోజులుగా వార్తల్లో తెగ చర్చనీయాంశమవుతోన్న టీమిండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. రీసెంట్ గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో కొత్త గర్ల్ ఫ్రెండ్‌తో (రూమర్) కలిసి మైదానంలో సందడి చేసిన అతడు.. తాజాగా ఐపీఎల్ 2025 సీజన్ కోసం ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఈ క్రమంలోనే తాజాగా.. తనకు సవాల్ విసిరే బ్యాటర్ల్లు ఎవరో పేర్లు తెలిపాడు. వారిలో కోహ్లీ, రోహిత్ లేకపోవడం గమనార్హం.చాహల్.. ఈసారి పంజాబ్ కింగ్స్ తరఫున ఐపీఎల్ 2025 బరిలోకి దిగబోతున్నాడు. రూ.18 కోట్లు పెట్టి మరీ అతడని పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. అయితే తాజాగా ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న చాహల్.. సన్ రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు అని చెప్పాడు. వారు భారీ సిక్స్ లు బాదుతారని పేర్కొన్నాడు.స్టార్ . ఒకరు హెన్రిచ్ క్లెసెన్. ఇంకొకడు నికోలస్ పూరన్. వాళ్లకు చాలా శక్తి ఉంది. బంతులను బలంగా బాదుతారు. ఎడ్జెస్ లోనూ సిక్స్ లు బాదుతారు. వాళ్లకు బౌలింగ్ వేయడం సవాల్ గా ఉంటుంది. అలానే వాళ్లపై నేను కూడా సిక్స్ లు బాదాను. బానే రాణించాను. అయితే నేను బౌలింగ్ చేసేటప్పుడు ప్రత్యర్థి ఫేమ్ చూడను. స్టార్ బ్యాటర్లా లేదా చిన్న బ్యాటర్లా అనేది చూడను. ఎందుకంటే వాళ్ల ఫేమ్ చూస్తే మనపై ఒత్తిడి పెరుగుతుంది. నా దగ్గర బంతి ఉంది, వాళ్ల దగ్గర బ్యాట్ ఉంది అంతే. నేను యుద్ధంలో గెలవాలి అంతే. నేను 6.5 అడుగుల ఎత్తు ఉండకపోవచ్చు. వెడల్పైన ఛాతీ లేకపోవచ్చు. నా మెదడే నా బలం. నేను దానిపైనే మాత్రం ఫోకస్ చేస్తాను." అని చెప్పుకొచ్చాడు. అలానే ఈ ఐపీఎల్ కొత్త సీజన్‌లో కొత్త అవతారం ఎత్తేందుకు తాను సిద్ధమంటూ చాహల్ ఇటీవలే ఓ వీడియోలో చెప్పాడు. అవకాశం ఇస్తే ఓపెనర్ గా రాణిస్తానని అన్నాడు.పంజాబ్ కింగ్స్ ఈ సీజన్ లో తన తొలి మ్యాచ్ ను మార్చి 25న అహ్మదాబాద్ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది.


## రాయల్ చాలెంజర్స్ బెంగళూరు టైటిల్ వేటలో..! సన్నాహాలు మొదలుపెట్టిన విరాట్ కోహ్లీ




ఐపీఎల్ 2025 కోసం రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఖీఅః) స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ సన్నాహాలు ప్రారంభించాడు. ఈ నెల 22 నుంచి ఐపీఎల్ సీజన్ మొదలవనున్నది. తొలి మ్యాచ్ ఆర్‌సీబీ, డిపెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరుగనున్నది. మొదటి మ్యాచ్‌కు ముందు, కోహ్లీ సన్నాహాలు చేసి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. కోహ్లీ నెట్స్‌లో త్రోడౌన్ స్పెషలిస్ట్‌తో ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆర్‌సీబీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ టైటిల్ సాధించడంలో విరాట్ కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లోనూ అదే ఫామ్‌ను కొనసాగించాలని చూస్తున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ తర్వాత కొద్దిరోజుల పాటు విరామం తీసుకొని.. ఆలస్యంగా ఆర్‌సీబీ జట్టుతో చేరాడు. ఆర్‌సీబీ ఈ సారి రజత్ పాటిదాన్ నాయకత్వంలో ఆడనున్నది. ఫ్రాంచైజీ ఈ సారైనా టైటిల్‌ను సాధించాలన్న కసితో ఉన్నది.చాంపియన్స్ ట్రోఫీలో విరాట్ ఐదు మ్యాచ్‌ల్లో 54.50 సగటుతో 218 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ, మరో హాఫ్ సెంచరీ చేశాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో రాణించలేకపోయాడు. పాకిస్తాన్‌పై అజేయ సెంచరీ చేసి భారత్‌కు విజయాన్ని అందించాడు. న్యూజిలాండ్‌తో జరిగిన గ్రూప్ దశలోని చివరి మ్యాచ్‌లో తేలిగ్గా అవుట్ అయ్యాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో కోహ్లీ 84 పరుగులు చేసి భారత్‌ను టైటిల్ మ్యాచ్ సాధించడంలోనూ కీలకపాత్ర పోషించాడు. కోహ్లీ ప్రస్తుతం ఐపీఎల్‌లోనూ అదే ఫామ్‌ను కొనసాగించాలని చూస్తున్నాడు. ఈ సారైనా ఆర్‌సీబీ తరపున టైటిల్ సాధించాలని విరాట్ కసితో ఉన్నాడు. ఫాఫ్ డు ప్లెసిస్ జట్టును వీడిన నేపథ్యంలో.. కోహ్లీ మరోసారి ఆర్‌సీబీ కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరిస్తాడనే చర్చ జరిగింది. అయితే, ఫ్రాంచైజీ రజన్ పాటిదార్‌పై నమ్మకంతో అతనికి అప్పగించింది. 2021లో కోహ్లీ ఆర్‌సీబీ కెప్టెన్సీని వదులుకున్నాడు. విరాట్ సైతం మళ్లీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టేందుకు అంగీకరించలేదు.

## పోలీస్ గెటప్‌లో గంగూలీ.. ఫస్ట్‌లుక్ అదుర్స్

కోల్‌కతా: టీం ఇండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ క్రికెట్ మైదానంలో ఎన్నో అద్భుతాలు సృష్టించారు. తనదైన బ్యాటింగ్‌తో, అద్భుతమైన బౌలింగ్‌తో ఆయన కోట్లాది మంది అభిమానుల్ని సంపాదించుకున్నారు. అయితే ఇప్పుడు గంగూలీ యాక్టింగ్‌లోకి అడుగుపెట్టారు. అయినా యాక్టింగ్ చేస్తున్నారని కొన్ని రోజులుగా టాక్ వినిపిస్తోంది. అయితే.. 'ఖాకీ: ది బెంగాల్ ఛాప్టర్' సిరీస్‌లో ఆయన ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నట్లు కొన్ని ఫోటోలు కూడా వైరల్ అయ్యాయి. అయితే తాజాగా ఇందుకు సంబంధించిన వీడియోని నెట్‌ఫ్లిక్స్ విడుదల చేసింది. 'ది బెంగాల్ టైగర్ మీట్స్ బెంగాల్ ఛాప్టర్' అంటూ ఈ వీడియోకి క్యాప్షన్ ఇచ్చింది. ఈ వీడియోలో గంగూలీ పోలీస్ యూనిఫాంలో కనిపిస్తారు. అది చూసి అందకు ఆశ్చర్యపోగా.. దర్శకుడు హీరో చేయాల్సిన పనులు చెబుతాడు.



కానీ, గంగూలీ అవి చేయలేకపోవడంతో.. ఈ సిరీస్‌ని మార్కెటింగ్ చేయాలని కోరుతాడు. అందుకు ఆయన ఓకే అంటాడు. మొత్తానికి ఈ యాడ్ గంగూలీ అభిమానులనే కాదు.. అందరిని ఆకట్టుకుంటుంది. గంగూలీ నిజంగానే ఓ చిన్న పాత్రలో నటిస్తే బాగుంటుంది అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మార్చి 20వ తేదీ నుంచి 'ఖాకీ: ది బెంగాల్ ఛాప్టర్' ప్రసారం కానుంది.

## అతనే ఆల్‌టైమ్ బెస్ట్ ఫినిషర్: శశాంక్ సింగ్

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ మహేంద్ర సింగ్ ధోనీ అని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశాంక్ సింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ధోనీని తొలిసారి కలిసినప్పుడు తనను గుర్తుపట్టాడని తెలిపాడు.'ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ. ఆయనో దిగ్గజం. ధోనీని నేను తొలిసారి కలిసినప్పుడు ఆయన నన్ను గుర్తుపట్టారు. అది నాకు చాలా పెద్ద విషయం. ఎందుకంటే ధోనీలాంటి దిగ్గజ ఆటగాడికి మన పేరు తెలియడం కంటే మించిన గొప్ప విషయం ఏం ఉంటుంది. ఆయన నాకు కొన్ని సలహాలు ఇచ్చారు. అవి నాకు బాగా ఉపయోగపడ్డాయి.' అని శశాంక్ సింగ్ తెలిపాడు.టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తనకు ఇష్టమని, అతని సారథ్యంలో ఆడటం తన కలని చెప్పాడు. 'ప్రతీ ఒక్కరు రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి సానుకూలంగా చెప్తారు. అతను ఆటగాళ్లకు అండగా ఉంటాడు. వారికి చాలా అవకాశాలు ఇస్తాడు. అతను చాలా తెలివైన కెప్టెన్. అతని ఫీల్డ్ సెటప్ చాలా ఫన్నీగా ఉంటుంది. నేను ఎవరి కెప్టెన్సీలోనైనా ఆడాలనుకుంటే అది రోహిత్ శర్మనే. అతను బోంబేకు చెందినవాడు. ఇప్పటికే అతనితో కలిసి ఒకసారి బ్యాటింగ్ చేసే అవకాశం దక్కింది. అప్పుడు ఆయన కెప్టెన్ కాదు. అతని సారథ్యంలో ఆడాలని ఉంది. అదే నా కోరిక'అని శశాంక్ సింగ్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో శశాంక్ సింగ్ పంజాబ్ కింగ్స్ తరపున బరిలోకి దిగనున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్లలో శశాంక్ సింగ్ సంచలన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. దాంతో అతన్ని పంజాబ్ కింగ్స్ రూ. 5 కోట్లకు తీసుకుంది.




## 62 ఏళ్లకు ఇంటర్నేషనల్ క్రికెట్ లో అరంగేట్రం.. కట్ చేస్తే.. 6 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిన ప్లేయర్!

2025 మార్చి 10న గ్వాసిమాలో జరిగిన ు20 అంతర్జాతీయ (ు20ఐ) మ్యాచ్‌లో కోస్టారికా జట్టుతో జరిగిన పోరులో ఫాక్లాండ్ దీవుల తరఫున అరంగేట్రం చేసిన మాథ్యూ బ్రౌన్లీ క్రికెట్ చరిత్రలో ఓ విశేష ఘట్టాన్ని లిఖించాడు. 62 ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన అతను, పురుషుల క్రికెట్‌లో అతి పెద్ద వయస్సులో అరంగేట్రం చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ ఘనత సాధించే ముందు, ఆగస్టు 2019లో రొమేనియాతో జరిగిన ు20ఐ మ్యాచ్‌లో టర్కీ తరఫున 59 ఏళ్ల వయసులో తొలి అంతర్జాతీయ ప్రదర్శన ఇచ్చిన ఉస్మాన్ గోకర్ ఈ రికార్డు తన పేరిట కలిగి ఉన్నాడు. అయితే బ్రౌన్లీ ఆ రికార్డును అధిగమించి క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయం రాశాడు.తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో బ్రౌన్లీ ఇప్పటివరకు మూడు ు20ఐ లు ఆడి, మూడు ఇన్నింగ్స్‌ల్లో 6 పరుగులు సాధించాడు. అందులో రెండు ఇన్నింగ్స్‌లలో నాట్-అవుట్ గా నిలిచాడు. బౌలింగ్‌లో ఒక ఓవర్ వేసినప్పటికీ, తన తొలి అంతర్జాతీయ వికెట్‌ను ఇప్పటివరకు పొందలేదు. అయితే, అంత పెద్ద వయసులో కూడా అంతర్జాతీయ వేదికపై అరంగేట్రం చేయడం అనేది క్రికెట్ చరిత్రలో ప్రత్యేకమైన సంఘటనగా నిలిచిపోయింది.అంతర్జాతీయ క్రికెట్‌లో అతి పెద్ద వయస్సులో అరంగేట్రం చేసిన ఆటగాళ్ల జాబితాలో బ్రౌన్లీ ముందు ఇంగ్లాండ్‌కు చెందిన జేమ్స్ సౌథర్, పాకిస్తాన్‌కు చెందిన మిరాన్ బక్ష్, భారతదేశానికి చెందిన రుస్తోంజీ జంషెడ్జ్ వంటి ప్రముఖ ఆటగాళ్లు ఉన్నారు. కానీ, 62 ఏళ్ల వయసులో అరంగేట్రం చేసిన అతను, ఈ జాబితాలో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఇది ముసలి వయసులో కూడా ఆటపట్ల ఉన్న అంకితభావాన్ని, పట్టుదల, ప్రేమను ప్రతిబింబించే అత్యద్భుతమైన ఉదాహరణ. బ్రౌన్లీ సాధించిన ఈ అరుదైన ఘనత క్రికెట్ ప్రపంచానికి ప్రేరణగా మారింది.మాథ్యూ బ్రౌన్లీ అరుదైన రికార్డు సాధించడం వెనుక అతని శ్రమ, పట్టుదల, ఆటపట్ల ఉన్న ప్రేమ ఎంతో గొప్పది. సాధారణంగా, క్రికెట్‌లో ఒక ఆటగాడు తన 30ల చివర్లో లేదా 40ల ప్రారంభంలోనే కెరీర్‌కు ముగింపు పలుకుతుంటాడు. అయితే, 62 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేయడం అనేది కేవలం ప్రతిభతోనే సాధ్యమయ్యేది కాదు. అంతకంటే ఎక్కువగా, మానసిక స్థైర్యం, శారీరక సహనశక్తి, నిరంతర కృషి అవసరమయ్యే విషయం. క్రికెట్ ప్రపంచంలో చాలా మంది ఆటగాళ్లు తనకంటే చాలా తక్కువ వయస్సులోనే ఆట నుంచి రిటైర్ అవుతుంటే, బ్రౌన్లీ మాత్రం అంతర్జాతీయ స్థాయిలో తన ఆటను ప్రదర్శించే అవకాశం కోసం నిరీక్షించాడు. ఆటగాళ్ల ఆటగా పరిగణిస్తారు, కానీ బ్రౌన్లీ రికార్డు ఆ భావనను తప్పుబట్టింది. అతని అరంగేట్రం క్రికెట్‌లో వయస్సు ప్రాముఖ్యతను తగ్గించి, ఆటగాళ్ల నైపుణ్యాలను, శారీరక స్థితిగతులను ముఖ్యంగా చూడాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది. కేవలం వయస్సు పెరిగిందని కాదు, ఆటపై ప్రేమ, కృషి ఉంటే ఏ వయస్సులోనైనా గొప్ప స్థాయిలో ఆడొచ్చని అతను నిరూపించాడు.

# యాపిల్‌తో పాటు ఈ ఆహారాలు తినొద్దు! లేదంటే ఇబ్బందే!



రోజుకో యాపిల్ తింటే డాక్టర్‌కు దూరంగా ఉండొచ్చని పెద్దలు ఊరికే చెప్పలేదు. యాపిల్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ యాపిల్‌లో మెండుగా లభిస్తాయి. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే యాపిల్‌ను చాలామంది ఇష్టంగా తింటారు. అయితే, యాపిల్‌ను తినే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా, కొన్ని రకాల ఆహారాలతో కలిపి యాపిల్‌ను తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. అవేంటో తెలుసుకుందాం రండి. పాల ఉత్పత్తులు  యాపిల్‌తో పాటు పాలు, పెరుగు, చీజ్ వంటి పాల ఉత్పత్తులను తినడం అంత మంచిది కాదు. యాపిల్స్‌లో ఉండే ఆమ్లాలు, పాల ఉత్పత్తుల్లో ఉండే ప్రోటీన్లు కలిసి జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి. దీనివల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా, యాపిల్స్‌తో పాటు పాలు తాగడం వల్ల వికారం, వాంతులు కూడా కలుగుతాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి, యాపిల్ తిన్న వెంటనే పాల ఉత్పత్తులు తీసుకోకపోవడం ఉత్తమం.  కొన్ని రకాల కూరగాయలు: యాపిల్‌తో పాటు కొన్ని రకాల కూరగాయలు కూడా తినకూడదు. ముఖ్యంగా, క్యాబేజీ, బ్రోకలీ, కాలీఫ్లవర్ వంటి క్రూసిఫెరస్ కూరగాయలను యాపిల్‌తో కలిపి తినడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయి. ఈ కూరగాయలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. యాపిల్స్‌తో కలిపి తిన్నప్పుడు జీర్ణక్రియ మరింత నెమ్మదిస్తుంది. ఫలితంగా కడుపులో అసౌకర్యం కలుగుతుంది. అధిక ప్రోటీన్ ఆహారాలు: మాంసం, చేపలు, గుడ్లు వంటి అధిక ప్రోటీన్ ఆహారాలను యాపిల్‌తో కలిపి తినడం కూడా మంచిది కాదు. ప్రోటీన్లు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. యాపిల్స్ త్వరగా జీర్ణమయ్యే పండు. ఈ రెండింటినీ ఒకేసారి తినడం వల్ల జీర్ణక్రియలో గందరగోళం ఏర్పడుతుంది. దీనివల్ల పోషకాలు సరిగ్గా శోషించబడవు. అంతేకాకుండా, కడుపులో బరువుగా అనిపించడం, మలబద్ధకం వంటి సమస్యలు కూడా వస్తాయి. ఖనీలివతీవట ఃఎ పుల్లని పండ్లు: యాపిల్‌తో పాటు పుల్లని పండ్లను కలిపి తినడం కూడా అంత మంచిది కాదు. నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి పుల్లని పండ్లను యాపిల్‌తో కలిపి తినడం వల్ల ఎసిడిటీ సమస్యలు వస్తాయి. ఈ పండ్లలో ఉండే ఆమ్లాలు ఒకదానితో ఒకటి కలిసి కడుపులో మంటను కలిగిస్తాయి. ముఖ్యంగా, ఎసిడిటీ సమస్య ఉన్నవారు ఈ కాంబినేషన్‌కు దూరంగా ఉండటం మంచిది.' ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు: ఇక ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాల గురించి చెప్పనక్కర్లేదు. వీటిని యాపిల్‌తో కలిపి తినడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. ప్రాసెస్ చేసిన ఆహారాల్లో పోషకాలు తక్కువగా, అనారోగ్యకరమైన కొవ్వులు, ఉప్పు, చక్కెర ఎక్కువగా ఉంటాయి. చక్కెర పానీయాలలో కేలరీలు ఎక్కువ కానీ పోషకాలు శూన్యం. వీటిని యాపిల్‌తో కలిపి తినడం వల్ల యాపిల్‌లోని పోషకాలు కూడా శరీరానికి సరిగ్గా అందవు. అంతేకాకుండా, బరువు పెరగడం, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. ఆహారాల కలయిక వెనుక శాస్త్రం: ఆయుర్వేదం వంటి సంప్రదాయ వైద్య విధానాలలో ఆహారాల కలయికకు చాలా ప్రాముఖ్యత ఉంది. కొన్ని రకాల ఆహారాలను కలిపి తినడం వల్ల జీర్ణక్రియ సక్రమంగా జరగదని, పోషకాలు సరిగ్గా అందవని వారు నమ్ముతారు. అయితే, ఆధునిక శాస్త్రం ఈ ఆహారాల కలయిక సిద్ధాంతాన్ని పూర్తిగా సమర్థించదు. కానీ, కొన్ని ఆహారాల కలయిక వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయని మాత్రం అంగీకరిస్తుంది. అయితే ఇవి సాధారణ సూచనలు మాత్రమే. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా స్పందిస్తుంది. కొన్ని ఆహారాలు కొందరికి పడకపోవచ్చు, మరికొందరికి ఎలాంటి సమస్యలు ఉండకపోవచ్చు. మీకు ఏ ఆహారాలు పడవు, ఏవిపడతాయిఅనేది మీ శరీరాన్ని గమనించి తెలుసుకోవడం ముఖ్యం. ఒకవేళ మీకు ఏదైనా ఆహారం తిన్న తర్వాత సమస్యలు వస్తున్నాయనిపిస్తే, వెంటనే వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగుతున్నారా.. అయితే ఈ ఆరోగ్య సమస్యలు రావడం పక్కా!

ఉదయం లేవగానే వేడి వేడిగా ఒక కప్పు బ్లాక్ కాఫీ తాగడం చాలా మందికి ఒక అలవాటు. ఇది రోజును ఉత్తేజంగా ప్రారంభించడానికి, నిద్రమత్తును వదిలించుకోవడానికి సహాయపడుతుంది. అయితే, ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదేనా అనే ప్రశ్న చాలా మందిలో ఉంటుంది. దీనిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు ఇది ఆరోగ్యకరమని భావిస్తే, మరికొందరు దీని వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు. బ్లాక్ కాఫీ ప్రయోజనాలు: బ్లాక్ కాఫీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది యాంటీఆక్సిడెంట్లకు గొప్ప మూలం, ఇవి శరీరంలోని కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. బ్లాక్ కాఫీలో కెఫీన్ ఉంటుంది, ఇది శక్తిని పెంచడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి, మానసిక స్థితిని ఉద్ధరించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, బ్లాక్ కాఫీ జీవక్రియను వేగవంతం చేస్తుంది . బరువు తగ్గడానికి కూడా తోడ్పడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, బ్లాక్ కాఫీ టైప్ 2 డయాబెటిస్, పార్కిన్సన్స్ వ్యాధి , కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం వల్ల కలిగే నష్టాలు: కడుపులో ఆమ్లత్వం పెరుగుతుంది: బ్లాక్ కాఫీతో అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ఖాళీ కడుపుతో తాగడం వల్ల కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. బ్లాక్ కాఫీ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో తాగినప్పుడు, ఇది కడుపులో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతుంది. ఇది గుండెల్లో మంట, అజీర్ణం, గ్యాస్ట్రిక్ సమస్యలు, ఇతర కడుపు సంబంధిత సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా గ్యాస్ట్రిక్ అల్సర్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు ఉన్నవారు ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం పూర్తిగా మానుకోవాలి. ఆందోళన – వణుకు: బ్లాక్ కాఫీలో కెఫీన్ ఉంటుంది. ఖాళీ కడుపుతో కెఫీన్ తీసుకోవడం వల్ల కొంతమందిలో ఆందోళన, వణుకు, గుండె దడ వంటి దుష్ప్రభావాలు కలగవచ్చు. కెఫీన్ శరీరంలో కార్టిసోల్ అనే ఒత్తిడి హార్మోన్ స్థాయిలను పెంచుతుంది. ఇది ఆందోళనను మరింత పెంచుతుంది.' పోషకాల శోషణకు ఆటంకం: బ్లాక్ కాఫీలో టానిన్లు అనే సమ్మేళనాలు ఉంటాయి. ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగినప్పుడు, టానిన్లు శరీరంలో ఐరన్ , ఇతర ముఖ్యమైన ఖనిజాల శోషణకు ఆటంకం కలిగించవచ్చు. ఇది పోషకాహార లోపాలకు దారితీయవచ్చు, ముఖ్యంగా ఇప్పటికే పోషకాహార లోపం ఉన్నవారిలో ఈ సమస్య మరింత పెంచే అవకాశం ఉంది. డీహైడ్రేషన్: కెఫీన్ మూత్రవిసర్జనను పెంచుతుంది. ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగినప్పుడు, ఇది శరీరంలో డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. శరీరం డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు, తలనొప్పి, అలసట మరియు ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఏమి చేయాలి? ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. ఇది వ్యక్తిగత శరీరం యొక్క సున్నితత్వం, ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. కొందరు ఎలాంటి సమస్యలు లేకుండా ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీని ఆస్వాదించవచ్చు. కానీ, చాలా మందికి ఇది ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. మీరు ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగిన తర్వాత కడుపులో అసౌకర్యంగా అనిపిస్తే, గుండెల్లో మంట లేదా ఇతర సమస్యలు వస్తే, వెంటనే ఖాళీ కడుపుతో తాగడం మానేయడం ఉత్తమం. ఆరోగ్యకరమైన మార్గం: బ్లాక్ కాఫీని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. మీరు ఆరోగ్యకరమైన మార్గంలో బ్లాక్ కాఫీని ఆస్వాదించవచ్చు. ఉదయం అల్పాహారం తిన్న తర్వాత లేదా భోజనం తర్వాత బ్లాక్ కాఫీ తాగడం ఉత్తమం. ఆహారం కడుపులో ఆమ్లత్వం యొక్క ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది . దుష్ప్రభావాలను నివారిస్తుంది. బ్లాక్ కాఫీ యొక్క ఆమ్ల స్వభావాన్ని తగ్గించడానికి పాలు లేదా క్రీమ్ కలపవచ్చు. ఇది కడుపుపై సున్నితంగా ఉంటుంది . దుష్ప్రభావాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మీరు బ్లాక్ కాఫీకి కొత్తవారైతే, తక్కువ మోతాదుతో ప్రారంభించండి . మీ శరీరం ఎలా స్పందిస్తుందో చూడండి. నెమ్మదిగా మోతాదును పెంచుకోండి. మీ శరీరం ఏమి చెబుతుందో వినడం చాలా ముఖ్యం. ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగిన తర్వాత మీకు ఏదైనా అసౌకర్యంగా అనిపిస్తే, వెంటనే దాన్ని మానేయండి. బ్లాక్ కాఫీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, ఖాళీ కడుపుతో తాగడం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కడుపులో ఆమ్లత్వం పెరగడం, ఆందోళన, పోషకాల శోషణకు ఆటంకం, డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తవచ్చు. మీ శరీరం ఎలా స్పందిస్తుందో గమనించి, తిన్న తర్వాత బ్లాక్ కాఫీ తాగడం లేదా పాలు కలపడం వంటి ఆరోగ్యకరమైన మార్గాలను ఎంచుకోవడం ఉత్తమం. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా బ్లాక్ కాఫీని ఆస్వాదించండి, కానీ మీ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోండి!



# ఈ ఒక్క ఆకు తీసుకోండి.. జీవితంలో డాక్టర్ అవసరమే రాదు



ఆకుపచ్చగా ఉండే ప్రతి ఆకుకూర, మొక్క ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. తోటకూర, పాలకూర, బచ్చలికూర, చుక్కకూర, మెంతికూర... ఇలా అన్ని ఆకుకూరలు ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. అలాంటికోవకే చెందిన గంటగరాకు చాలా సాధారణమైన మొక్క. కానీ ఏ ఆకు ఇవ్వని ప్రయోజనాలను ఇది కల్పిస్తుంది. దీనిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇందులో ఉండే పోషక విలువలు అనంతనం అని చెప్పొచ్చు. విటమిన్ ఎ, విటమిన్ సి మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లు, మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం మరియు ఐరన్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. మొక్కల ఆధారిత ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలకు మంచి మూలం. గంటగరాకులో బీటా-కెరోటిన్, గ్లూటాతియోన్, బీటాలైన్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. గంటగరాకు ఆరోగ్య ప్రయోజనాలు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. విటమిన్ ఎ కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కారణంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గంటగరాకు ఉపయోగించే విధానాలు గంటగరాకును ఆకుకూరగా వండుకుని తినవచ్చు. పచ్చి గంటగరాకు ఆకులను సలాడ్లలో ఉపయోగించవచ్చు. గంటగరాకు ఆకులను జ్యూస్‌గా కూడా తీసుకోవచ్చు.గంటగరాకును సూప్‌లలో కూడా ఉపయోగించవచ్చు. అయితే కొంతమందికి గంటగరాకు వల్ల అలెర్జీ ప్రతిచర్యలు కలిగే అవకాశం ఉంది. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు గంటగరాకును ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

# వేసవిలో చర్మం మెరిసిపోవాలంటే.. ఈ "గ్లో జ్యూస్" ట్రై చేయండి!



ప్రతి ఒక్కరూ మెరిసే, ఆరోగ్యకరమైన చర్మాన్ని కోరుకుంటారు. ఇది అందాన్ని పెంచడమే కాకుండా, మన ఆరోగ్యాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. మార్కెట్లో లభించే సౌందర్య ఉత్పత్తులు ఎన్నో ఉన్నప్పటికీ, సహజమైన పద్ధతిలో చర్మాన్ని మెరుగుపరుచుకోవడం ఎప్పుడూ ఉత్తమమైన ఎంపిక. అలాంటి ఒక అద్భుతమైన సహజ పరిష్కారమే ' గ్లో జ్యూస్' . ఈ సింపుల్ రెసిపీ మీ చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది, లోపలి నుండి ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. మెరిసే చర్మం కోసం సహజ మార్గం: మెరిసే చర్మం కోసం వెతుకుతున్నారా? రసాయనాలతో నిండిన ఉత్పత్తులకు బదులుగా, ప్రకృతి అందించే అద్భుతమైన పదార్థాలతో మీ చర్మానికి కావలసిన పోషణను అందించవచ్చు. ' గ్లో జ్యూస్' అలాంటి ఒక దివ్యమైన పానీయం. దీనిలో ఉపయోగించే ప్రతి పదార్థం చర్మ సౌందర్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేకంగా సహాయపడుతుంది. ఈ జ్యూస్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ చర్మం లోపలి నుండి మెరుస్తుంది, మచ్చలు తగ్గుతాయి, చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. క్యారెట్ విటమిన్ ఎ మరియు బీటా కెరోటిన్‌కు గొప్ప మూలం. విటమిన్ ఎ చర్మ కణాలను ఆరోగ్యంగా ఉంచడానికి, చర్మం పొడిబారకుండా ఉండటానికి సహాయపడుతుంది. బీటా కెరోటిన్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తుంది మరియు చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. బీట్‌రూట్: బీట్‌రూట్ యాంటీఆక్సిడెంట్స్ మరియు విటమిన్ సి సమృద్ధిగా కలిగి ఉంటుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేయడానికి, చర్మ కణాలను పునరుత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. బీట్‌రూట్ చర్మానికి సహజమైన గులాబీ రంగును అందిస్తుంది మరియు చర్మం కాంతివంతంగా కనిపించేలా చేస్తుంది. అల్లం: అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది చర్మంపై వాపులు, మొటిమలు మరియు ఇతర చర్మ సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. అల్లం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, ఇది చర్మానికి పోషకాలు సరిగా అందేలా చేస్తుంది. ' నిమ్మకాయ: నిమ్మకాయ విటమిన్ సి యొక్క గొప్ప మూలం. విటమిన్ సి చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది, ఇది చర్మాన్ని దృఢంగా మరియు యవ్వనంగా ఉంచడానికి సహాయపడుతుంది. నిమ్మకాయ చర్మాన్ని కాంతివంతం చేయడానికి, మచ్చలను తగ్గించడానికి కూడా ఉపయోగపడుతుంది. యాపిల్: యాపిల్ ఫైబర్ మరియు విటమిన్లు సమృద్ధిగా కలిగి ఉంటుంది. ఫైబర్ శరీరం నుండి విష పదార్థాలను తొలగించడానికి సహాయపడుతుంది, ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. యాపిల్ చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి కూడా సహాయపడుతుంది. పసుపు: పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతివంతం చేయడానికి, మచ్చలను తగ్గించడానికి మరియు చర్మ సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. గ్లో జ్యూస్ రెసిపీ తయారు చేసే విధానం: ఈ జ్యూస్ తయారు చేయడం చాలా సులభం, మరియు దీనికి కావలసిన పదార్థాలు మీ ఇంటి వంటగదిలోనే సులభంగా లభిస్తాయి.



# సినిమా




## ఏప్రిల్ 4న విడుదల కాబోతున్న లైఫ్ (లవ్ యువర్ ఫాదర్)!



దివంగత లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తనయుడు సింగర్ ఎస్పీ చరణ్ చాలా ఏళ్ళ తర్వాత 'లైఫ్' (లవ్ యువర్ ఫాదర్) అనే సినిమాతో మళ్ళీ రీ ఎంట్రీ ఇస్తున్నారు. మనీషా ఆర్ట్స్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్స్ పై కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో ఈ లైఫ్ (లవ్ యువర్ ఫాదర్) సినిమా రాబోతుంది. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా ఎస్పీ చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా.. వంటి నటీ నటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాకు సీనియర్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ కాపీ వచ్చింది. ఆ కాపీని చూసి సంతోషించిన మూవీ టీం మీడియాతో మాట్లాడారు. డైరెక్టర్ పవన్ కేతరాజు మాట్లాడుతూ.. "కొడుకు బాధ్యత తీర్చేందుకు తండ్రి పడే ఆరాటం, తండ్రి కోసం కొడుకు చేసే పోరాటం కథే ఈ సినిమా. ఈ కథ అంతా కాశీ బ్యాక్ డ్రాప్ లో జరుగుతుంది. సినిమాలో శివతత్వాన్ని కూడా చూపించాం. హీరో తండ్రి పాత్రలో రాఖ చరణ్ గారు ఈ సినిమాకి చాలా ప్లస్ అయ్యారు. సినిమా విజువల్స్ చాలా గ్రాండ్ గా ఉండబోతున్నాయి. ముఖ్యంగా మెలోడీ బ్రహ్మ మణి శర్మ గారి బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. క్లైమాక్స్ ఈ సినిమాకు హైలెట్ గా నిలుస్తుంది" అని తెలిపారు. నిర్మాత అన్నపరెడ్డి రామస్వామి రెడ్డి మాట్లాడుతూ.. "సినిమా చాలా బాగా వచ్చింది. సినిమాలో ఎక్కువ భాగం కాశీలోనే షూట్ చేసాం. ఈ సినిమాలో దైవత్వంతో పాటు తండ్రి కొడుకుల మధ్య ఉన్న బంధాన్ని కూడా చాలా బాగా చూపించబోతున్నాం. ఫస్ట్ కాపీ చూశాక ఖీఖీ చాలా అద్భుతంగా అనిపించింది. సినిమాపై మా నమ్మకం ఇంకా పెరిగింది. వెంటనే మణి శర్మ గారిని సత్కరించడానికి వెళ్ళాం. ఖీఖీ బాగా కుదిరినందుకు ఆయన కూడా చాలా సంతోషించారు. ఇక ఈ సినిమాను ఏప్రిల్ 4న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. ఈ నెల 27న ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుపుతాం." అని తెలిపారు. ఇక ఈ సినిమాకు డైలాగ్స్ నాగ మాధురి రాశారు. డీవోపీగా శ్యామ్ కే నాయుడు, ఎడిటర్ గా రామ కృష్ణ, ఆర్ట్ డైరెక్టర్ గా చిడిపల్లి శంకర్, కొరియోగ్రాఫర్ గా మొయిన్, ఫైట్ మాస్టర్ గా కార్తీక్, పిఆర్ఓగా మధు వీఆర్ వ్యవహరించారు.



## సినీ ఇండస్ట్రీలో ఉండాలంటే సిగ్గు ఉండకూడదు



నితిన్ హీరోగా నిత్య మీనన్ హీరోయిన్ గా విజయ్ కుమార్ కొండా దర్శకత్వంలో వచ్చిన సినిమా గుండెజారి గల్లంతయ్యిందే. 2013లో రిలీజైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన విషయం తెలిసిందే. ఆల్రెడీ నితిన్, నిత్య కలిసి చేసిన ఇష్క్ మూవీ మంచి హిట్ అవడం, అదే హీరోహీరోయిన్ కాంబినేషన్ లో వచ్చిన గుండెజారి గల్లంతయ్యిందే కూడా హిట్ అవడంతో నితిన్-నిత్యను సూపర్ హిట్ పెయిర్ అనేశారు ఆడియన్స్. ఈ సినిమాలో ఇండియన్ బ్యాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాలా ఓ స్పెషల్ సాంగ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ సినిమా కంటే ముందు కూడా తనకు చాలా సినిమాల్లో ఆఫర్లు వచ్చినట్టు గుత్తా జ్వాలా రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. బ్యాడ్మింటన్ లో పీక్ లో ఉన్నప్పుడు తనకు పలు సినీ ఛాన్సులు వచ్చాయని, కానీ వాటన్నింటినీ తాను తిరస్క రించినట్టు జ్వాలా తెలిపారు. ఇండస్ట్రీలో తనకెంతో మంది ఫ్రెండ్స్ ఉన్నారని, ఇండస్ట్రీలో ఉంటే ఎలా ఉండాలో వారిని చూస్తే అర్థమవుతుందని, తాను వారిలా ఉండలేనని, సినిమాల్లో ఉండాలంటే మనమెంతో మారాలని, సిగ్గు పడకుండా ప్రతీ విషయంలో అడ్జస్ట్ అవుతూ ఉండాలని, తన భర్త విష్ణు విశాల్ కూడా సినిమాల్లో ఉన్నారని చెప్పిన జ్వాలా, ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉండేవారికి 24 గంటలూ ఏదొక పని ఉంటుందని, కానీ స్పోర్ట్స్ పర్సన్స్ కు అలా కాదని, 10 గంటలు ప్రాక్టీస్ చేస్తే తర్వాత రెస్ట్ తీసుకోవచ్చని అన్నారు.  ఇన్ని తెలిసినప్పటికీ గుండెజారి గల్లంతయ్యిందే సినిమాలో సాంగ్ చేయడానికి రీజన్ మాత్రం తన ఫ్రెండ్ నితినే అని ఆమె చెప్పుకొచ్చింది. ఓ సారి పార్టీలో ఉన్నప్పుడు నితిన్ తనకు ఆ స్పెషల్ సాంగ్ గురించి చెప్పి ఆ సాంగ్ ను చేయమని అడిగాడని, దానికి తాను క్యాజువల్ గా ఓకే చెప్పానని, కానీ మూడ్నెళ్ల తర్వాత నితిన్ వచ్చి సాంగ్ ఫైనల్ చేశామని చెప్పాడని, తాను చేయలేనని చెప్పినా నితిన్ వినలేదని, తన కోసమే ఆ స్పెషల్ సాంగ్ చేశానని గుత్తా చెప్పారు. తాను ఆ సాంగ్ చేయడం వల్ల నేషనల్ మీడియాలో కూడా ఆర్టికల్స్ వచ్చాయని, ఫలితంగా సినిమాకు మంచి ప్రమోషన్ జరిగిందని, నితిన్ కూడా నీ వల్లే తమ సినిమాకు నేషనల్ మీడియాలో ప్రమోషన్స్ జరుగుతున్నాయని అనేవాడని, ఆ సాంగ్ వల్ల జరిగిన మంచేదైనా ఉందంటే నితిన్ కు హిట్ దక్కడమేనని, ఇప్పుడు దాని గురించి మాట్లాడాలంటేనే చాలా ఇబ్బందిగా ఉందని గుత్తా జ్వాలా చెప్పారు.


## దేవీ సంస్కారం గురించి హరీష్ శంకర్ ట్వీట్!

ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్లకు ప్రత్యేక క్రేజ్ ఉంటుంది. ఆ కాంబినేషన్లు హీరో- హీరోయిన్‌ది కావొచ్చు, హీరో- డైరెక్టర్ అవొచ్చు, డైరెక్టర్- మ్యూజిక్ డైరెక్టర్ అవొచ్చు. సినిమాల ఫలితాలను పక్కన పెడితే వారి కాంబోలో సినిమా వస్తుందంటే చాలు అనౌన్స్‌మెంట్‌తోనే ఆ సినిమాలకు క్రేజ్ అమాంతం పెరిగిపోతుంటుంది. అలాంటి ఓ కాంబినేషన్ డైరెక్టర్ హరీష్ శంకర్- మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్‌ది. వీరిద్దరిదీ సూపర్ హిట్ కాంబినేషన్. వీరిద్దరి కాంబోలో వచ్చిన గబ్బర్ సింగ్ మూవీ ఒక్కటి చాలు వీరి కాంబో గురించి చెప్పడానికి. గబ్బర్ సింగ్ తర్వాత వీరిద్దరి కలయికలో వచ్చిన దువ్వాడ జగన్నాథం సినిమా కూడా మ్యూజికల్ గా మంచి హిట్ సాధించింది.! గబ్బర్ సింగ్, డీజే తర్వాత హరీష్ శంకర్ చేసిన గద్దలకొండ గణేష్ సినిమాకు కూడా దేవీ శ్రీ ప్రసాద్‌నే మ్యూజిక్ డైరెక్టర్ గా అనుకుని, అఫీషియల్ గా అనౌన్స్ కూడా చేశారు. కానీ చివరకు ఆ సినిమా నుంచి దేవీ తప్పుకున్నాడు. ఉన్నట్టుండి గద్దలకొండ గణేష్ సినిమా నుంచి తప్పుకోవడానికి గల కారణాన్ని దేవీ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. గద్దలకొండ గణేష్ కోసం తనను మ్యూజిక్ డైరెక్టర్ గా అనుకుని హరీష్ నెరేషన్ కూడా ఇచ్చారని, ఈ సినిమా చేసేద్దాం అనుకునేలోగా సర్‌జీ.. ఇందులో వెల్లువొచ్చె గోదారమ్మ సాంగ్ ను రీమిక్స్ చేద్దామనుకుంటున్నానని చెప్పారని, కానీ తాను రీమిక్స్ పాటలు చేయకూడదనే రూల్ పెట్టుకున్నానని దేవీ తెలిపాడు.  హరీష్ తనను ఎంత కన్విన్స్ చేద్దామనుకున్నా దానికి తాను ఒప్పుకోకపోవడంతో, చివరకు హరీషే కాంప్రమైజ్ అయి రీమిక్స్ సాంగ్ ను తీసేద్దామనుకున్నారని కానీ దానికి తాను ఒప్పుకోలేదని దేవీ తెలిపాడు. గతంలో హరీష్ ను కూడా ఈ ప్రశ్న అడిగారని, దానికి రీమిక్స్ చేయడం ఆయనకు ఇష్టముండదని, అందుకే ఆ ప్రాజెక్ట్ చేయలేకపోయాడని చాలా హుందాగా చెప్పారని, ఆయన చెప్పిన విధానం ఎంతో నచ్చి వెంటనే సర్ జీ కి ఐ లవ్ యూ చెప్పానని గుర్తు చేసుకున్నాడు దేవీ. దేవీ మాట్లాడిన ఈ విషయాన్ని హరీష్ తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ గుర్తింపు కోసం, క్రేజ్ కోసం ఏదైనా మాట్లాడే ఈ రోజుల్లో గుర్తుంచుకుని మరీ మీరు ఇలా మాట్లాడటం మీ గొప్పతనమని, మీ మ్యూజిక్ గురించే కాకుండా మీ సంస్కారం గురించి కూడా అందరూ మాట్లాడుకునేలా చేశారని రాసుకొచ్చాడు.



## గౌతమ్ మీనన్ కి ఆ స్టార్ హీరో ఛాన్స్!

డైరెక్టర్ గా గౌతమ్ మీనన్ కి సరైన సక్సస్ పడి చాలా కాలమవుతోన్న సంగతి తెలిసిందే. చివరికి డైరెక్ట్ చేసిన సినిమా కూడా రిలీజ్ చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కొంత కాలంగా నటుడిగా కొనసా గుతున్నారు. డైరెక్షన్ పక్కన బెట్టి ఇతర స్టార్ హీరోల చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. అయితే మలయాళం, తమిళ్ లో మాత్రం సినిమాలు చేస్తున్నా? అవి పెద్దగా వెలుగులోకి రావడం లేదు. ఈ నేపథ్యంలో గౌతమ్ మీనన్ స్టార్ హీరో కార్తీ లిఫ్ట్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. ఇటీవలే కార్తీకి గౌతమ్ మీనన్ స్టోరీ వినిపించినట్లు సమాచారం. నచ్చడంతో ఆయన కూడా ఒకే చేసాడుట. అయితే ఇది గౌతమ్ మీనన్ సొంత కథ కాదు. జయమోహన్ ఈ చిత్రానికి స్టోరీ, స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. మరి ఈ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందన్నది చూడాలి. కానీ గౌతమ్ కిది మంచి కంబ్యాక్ అయ్యే అవకాశమే.దర్శకుడిగా ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన గౌతమ్ లవ్ స్టోరీలకు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. మళ్లీ మునుపటిలో క్రేజీ డైరెక్టర్ గా మారాలంటే సక్సెస్ ఒక్కటే మార్గం. మరి కార్తీ ఇచ్చిన అవకాశాన్ని ఎంత వరకూ సద్వినియోగం చేసుకుంటాడో చూడాలి. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రారంభమ వుతుందన్నది తెలియాలి. ప్రస్తుతానికి కార్తీ చేతిలో చాలా ప్రాజెక్ట్ లున్నాయి. ప్రస్తుతం 'సర్దార్ 2' లో నటిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. త్వరలోనే 'ఖైదీ -2' చిత్రీకరణ మొదల వుతుంది. అలాగే సముద్ర దొంగల కథతో పని చేస్తున్నాడు. మరోవైపు 'కర్ణన్' ఫేం మారిసెల్వరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా చేయాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**